విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

మంగళవారం 11 ఫిబ్రవరి 2025 8 పేజీలు

ఇంటి స్థలం ఇచ్చే వరకు పోరాటం

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు వెంటనే గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ప్రత్తిపాడు తహశీల్ధార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం అర్హులైన పేదలచే పూరించిన అర్జీలను డిప్యూటీ తహశీల్ధార్ తేజకు -మిగతా 2 లో ...

పేదల బియ్యంపై నిఘా

కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసే పేదలత బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేయటం జరిగిందని, ఎక్కడా అవకతవకలకు ఆస్కారం లేకుండా ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ -మిగతా 2 లో ...

పోలీస్ కమిషనరేట్‌లో

'రియల్ గురు'..!

- రియల్ ఎస్టేట్, సివిల్ వివాదాల సెటిల్‌మెంట్‌లో సిద్ధహస్తుడు
- ప్రభుత్వ అండతో ఎన్‌టీఆర్ జిల్లా కమిషనరేట్‌లో చక్రం
- టీడీపీ ప్రభుత్వం రావడంతోనే విజయవాడలో పోస్టింగ్, ఆపైనా కీలక విభాగానికి ఇన్‌చార్జిగా నియామకం
- తాను చెప్పింది వినకుంటే ప్రజా ప్రతినిధులకు సైతం బెదిరింపులు, వినకపోతే ఎస్సీ, ఎస్టీ కేసుల బనాయింపు

> ఎన్‌టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో ఆయనో మూడోస్థాయి అధికారి హోదాలో పనిచేస్తున్నారు. అయితే, ప్రభుత్వ పెద్దల పలుకుబడితో రెండోస్థాయి అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ కమిషనరేట్‌లో చక్రం తిప్పుతున్నారు. చక్రం తిప్పడం కూడా ఆషామాషీగానే కాదు.. ఉన్నతాధికారులను సైతం తన చెప్పు చేతలలో పెట్టుకున్నారు.

విశాలాంధ్ర-విజయవాడ క్రైమ్ : విజయవాడ నగరంలో ఎక్కడ ఏం జరిగినా, నేనున్నానంటూ ప్రత్యక్షమవడంతోపాటు రాజీ చేయడంలో ఆయన సిద్ధహస్తుడు. సుమారు 15 ఏళ్లగా విజయవాడ, గుంటూరు నగరాలలో ఇన్‌స్పెక్టర్, ఏసీపీ, డీఎస్పీ హోదాలలో పని చేసిన ఆయన ప్రస్తుతం కమిషనరేట్‌లో కీలకమైన విభాగానికి అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తూ, జోరుగా 'సివిల్' సెటిల్‌మెంట్‌లు చేస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారికిసైతం వత్తాసు పలుకుతున్న ఆయన, ప్రజా ప్రతినిధులనుసైతం బెదిరించడం కమిషనరేట్‌లో ఇటీవల సంచలనంగా మారింది. అయినప్పటికీ, ప్రభుత్వ పెద్దల అండతో ఉన్నతాధికారులుసైతం ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలో ఉండి, కిందిస్థాయి అధికారులను బలి చేస్తున్నారు. విజయవాడ నగరంలో సివిల్ వివాదాలు, రియల్ ఎస్టేట్ దందాలకు ఈయన అండకాస్తూ వారికి 'రియల్' గురుగా ఉంటున్నారు. మరో రెండేళ్లలో పదవీ విరమణ చేయనున్న ఆ అధికారి పదవి ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే ఉద్దేశంతో, తన పరిధిలోని అధికారులను పావులుగా ఉపయోగించి రెండు చేతులా సంపాదిస్తున్నారు.

టీడీపీ ప్రభుత్వంలో ఆయనదే పెత్తనం

రాష్ట్రంలో టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో ఆయన ఎక్కడున్నా పెత్తనం చెలాయిస్తుంటారనేది పోలీసుశాఖలో అందరికీ తెలిసిన నగ్న సత్యం. ఉమ్మడి రాష్ట్రంలో విజయవాడ పోలీస్ కమిషనరేట్‌లోని విజయవాడ సెంట్రల్ జోన్‌లో ఒక కీలకమైన పోలీస్ స్టేషన్ అధికారిగా పని చేసిన ఆయనపై -మిగతా 2 లో ...

పారదర్శకంగా ఎన్నికల విధులు

ఎన్నికల వ్యయ నియంత్రణ బృందాలకు కలెక్టర్ బాలాజీ ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కృష్ణా -గుంటూరు శాసనమండలి పట్టభద్రుల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ అధికారులను ఆదేశించారు. ఎన్నిక నేపథ్యంలో జిల్లాలో నిర్వహించే ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాల్లో సోమవారం ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్సా టీమ్స్, వీడియో సర్వేలెన్స్ టీమ్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిందన్నారు. ఎంసిసిలో, ఎఫ్ ఎస్‌టి, విఎస్‌టిలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించిన వారిపై తీసుకున్న చర్యలపై -మిగతా 2 లో ...

రోడ్డు ప్రమాదాల ప్రాంతాల్లో

సైన్ బోర్డులు

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లాలోని రాష్ట్ర, జాతీయ రహదారులపై తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, ఆ ప్రాంతాలలో సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పోలీసు, రవాణా, ఆర్అండ్‌బి శాఖ అధికారులకు సూచించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆర్అండ్‌బి అధికారుల ఆధ్వర్యంలో సోమవారం "డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ" సమావేశం జరిగింది. కమిటీ చైర్మన్, కలెక్టర్ అరుణ్ బాబు యాక్సిడెంట్స్ డేటాను పరిశీలించి ప్రమాదల నివారణకు పలు సూచనలు చేశారు. ప్రమాదాలను గుర్తించిన బ్లాక్ స్పాట్లలో సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత శాఖలైనటు పోలీస్, రవాణా, ఆర్ అండ్ బి, నేషనల్ హైవేస్ మరియు ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని, ఫోన్ మాట్లాడుతూ -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్ కమిషనరేట్‌లో 'రియల్ గురు'..!

అప్పట్లోనే అనేక ఆరోపణలు వచ్చాయి. ఆ తర్వాత డీఎస్పీగా పదోన్నతి పొందిన ఆయన, 2014లో టీడీపీ అధికారంలోకి రాగానే మళ్లీ విజయవాడలోని ఒక కీలకమైన డివిజన్‌కు అధికారిగా పోస్టింగ్ తెచ్చుకున్నారు. ఆ తర్వాత ఆయన డబ్బుల కోసం టీడీపీ నాయకులపైనా కేసులు బనాయించిన సందర్భాలూ ఉన్నాయి. అలాంటపుడు ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తే, తన కిందిస్థాయి అధికారులను బలి చేయడం ఈయనకు వెన్నతో పెట్టిన విద్య. అందులో భాగంగానే విజయవాడలోని ఒక కీలకమైన డివిజన్ అధికారిగా ఉన్నపుడు టీడీపీ నాయకుడి బంధువుపై ఎస్సీ, ఎస్టీ కేసు బనాయించారు. అయితే, అప్పటి మంత్రి ఆగ్రహం వ్యక్తం చేయడంతో, తన కిందిస్థాయి అధికారిని సెలవుపై పంపించారు. తాజాగా, ఒక ప్రభుత్వ భూమిని ఒక రిటైర్డ్ అధికారి ఆక్రమించుకున్న ఘటనలోనూ, ఈ అధికారి ఆక్రమణదారునికే వత్తాసు పలికి, ప్రజా ప్రతినిధులను బెదిరించారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ ప్రజా ప్రతినిధి తన మాట వినలేదనే కోపంతో ఆయనపైనా ఎస్సీ, ఎస్టీ కేసు బనాయించగా, మంత్రి హోదా ఉన్న ఒక ఎమ్మెల్యే ఆగ్రహంతో తన జోన్‌లోని ఒక అధికారిని సెలవుపై పంపించేశారు.

ఆ జోన్‌కు ఎవరినీ రానీయకుండా..

గత వైసీపీ హయాంలో పొరుగు జిల్లాల్లో ఇతర విభాగాలలో పని చేసిన ఆయన, రాష్ట్రంలో టీడీపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం రావడంతోనే విజయవాడ పోలీస్ కమిషనరేట్‌లో 'అదనపు' స్థాయి అధికారిగా పోస్టింగ్ తెచ్చుకున్నారు. అంతేగాకుండా కమిషనరేట్‌లోని ఒక కీలకమైన విభాగానికి ఇన్‌చార్జిగా పోస్టింగ్ వేయించుకున్నారు. ప్రభుత్వంలో పలుకుబడి ఉండటంతో ఉన్నతాధికారులుసైతం ఆయనను కదిలించే అవకాశం లేకుండా పోయింది. ఆయనకు ఎంత పలుకుబడి ఉందంటే, తాను ఇన్‌చార్జిగా ఉన్న పోస్టులోకి ఎవరినీ రానీయకుండా అడ్డుకోవడం గమనార్హం. దీంతో ఈ రియల్, సివిల్ వివాదాల 'గురు' కమిషనరేట్‌లో ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతోంది.

ఇంటి స్థలం ఇచ్చే వరకు పోరాటం

అందజేశారు. ఈ సందర్భంగా జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ పేదలకు ఇంటి స్థలం ఇచ్చేవరకు పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ఇళ్ళ స్థలాల అంశంపై క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయాన్ని త్వరితగతిన అమలు జరిపేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా హనుమంతరావు, నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి రామిశెట్టి ఆదేశ్వరరావు, సహాయ కార్యదర్శి సోమేపల్లి వీరాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రెంటాల కుమారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తన్నీరు ప్రభుదాసు, నాయకులు పసుపులేటి వీరయ్య, మేడా తాతారావు తదితరులు పాల్గొన్నారు.

పేదల బియ్యంపై నిఘా

డా.జీ.లక్ష్మీశ తెలిపారు. స్థానిక భవానీపురంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదామును కలెక్టర్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బియ్యం కల్తీ, నాణ్యత, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన సీతారామపురంలోని 225వ నెంబర్ రేషన్ షాపులో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ దుకాణాలు ఎంఎల్ఎస్ పాయింట్లు, ఎండీయూ ఆపరేటర్లు కార్యకలాపాలు తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. పౌరసరఫరాల డీటీలు నెలలో 20 దుకాణాలను తనఖీ చేయాలని, తహసీల్దార్లు 5 దుకాణాలను తనిఖీ చేయాలని, పౌరసరపరా డీఎం, జిల్లా అధికారి ఎంఎల్ఎస్ పాయింట్లను తనిఖీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీనివాసు, డీఎస్‌వో పాపారావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఎన్నికల విధులు

రోజువారి నివేదికలను నిర్దేశించిన ప్రొఫార్మలో నమోదు ఏయాలని, ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలను నియమావళిని క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకోవాలనిఅన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, వారిని జిపిఎస్ ట్రాక్ సిస్టం ద్వారా నిరంతరాయంగా పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు మాట్లాడుతూ ఫ్లయింగ్ స్క్వాడ్ టీం, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్, వీడియో సర్వే లను టీం లు సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. ఎప్పటికప్పుడు తగిన సమాచారం అందించాలని, అన్నారు. ఎన్నికల వ్యయ నియంత్రణ టీంలకు డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీసర్ వై. సూర్య భాస్కరరావు పవర్ పాయింట్ ద్వారా శిక్షణ ఇచ్చారు.

రోడ్డు ప్రమాదాల ప్రాంతాల్లో సైన్ బోర్డులు

డ్రైవ్ చేసేవారి పట్ల కటినంగా వ్యవహరించాలని, హెల్మెట్ దరించేల చూడాలని పోలీస్ మరియు రవాణా శాఖలను కలెక్టర్ ఆదేశించారు. రొంపిచర్ల వద్ద అద్దంకి-నార్కెట్పల్లి హైవేపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని హై వే పై ఫ్లైఓవర్ నిర్మాణానికి అవకాశాలను పరిశీలించాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఎస్పీ కంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ నకరికల్లు అడ్డ రోడ్డు యూ టర్న్లు దగ్గర సైన్ బోర్డులు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి సంజీవరావు ,ఆర్అండ్‌బి ఇ.ఇ రాజ నాయిక్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసరావు, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి, నేషనల్ హైవే అధికారులు మరియు రోడ్ సేఫ్టీ ఎన్జీవో దుర్గ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చాలి

విశాలాంధ్ర-పొన్నూరు : సీపీఐ రాష్ట్ర పిలుపుమేరకు పొన్నూరు నియోజకవర్గ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం పొన్నూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమమునకు దేవరకొండ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి ఆరేటి రామారావులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల లబ్దిదారుల్లో 90 శాతం దళితులు, గిరిజనులు, మైనార్టీలు, వెనుకబడిన తరగతుల వారే ఉన్నారన్నారు. గతంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి ఒక్క సెంటు స్థలం కేటాయించి, ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు మాత్రమే ఇచ్చారన్నారు. అనేక చోట్ల ఇళ్ల స్థలాల లేఅవుట్లు అసంపూర్తిగా ఉన్నాయని కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయాయన్నారు. ఇళ్లు లేక పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇసుక, ఇటుక, ఇనుము, కంకరలతో పాటు గృహోపకరణాల ధరలు పెరగడంతో ఇంటి నిర్మాణం భారంగా మారిందన్నారు. ఎన్నికల సందర్భంగా పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు నివేశన స్థలాలతో పాటు గృహ నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చారన్నారు. పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు స్థలాలను కేటాయించి ఇల్లు నిర్మించుకునే వారికి నిర్మాణ ఖర్చులు పెరిగిన కారణంగా రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్ధార్ కార్యాలయంలో సంతకాలతో కూడిన వ్యక్తిగత అర్జీలు, వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రజిని, రామలక్ష్మి, సుబ్బమ్మ, కోటేశ్వరమ్మ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎక్కడ వారికి అక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి ప్రాంతంలో ఇళ్ళు లేని పేదల నుంచి స్వీకరించిన అర్జీలను సోమవారం సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, ఇళ్ళు లేని పేదలతో కలిసి తాడేపల్లి 6వ సచివాలయంలో అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా కాశయ్య మాట్లాడుతూ తాడేపల్లిలో రైల్వే, ఫారెస్ట్ పీడబ్ల్యూడీ, కొండ పోరంబోకు భూముల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారని అన్నారు. రైల్వే, ఫారెస్ట్, ఇరిగేషన్, కొండ పోరంబోకు స్థలాల్లో నివసిస్తున్న వారందరికీ ఎక్కడ వారికి అక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసి శాశ్వత పట్టాలు ఇవ్వాలని కోరారు. అలాగే గతంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చెప్పినట్లు పట్టణాల్లో రెండు సెంట్లు, రూరల్‌లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఐదు లక్షలు ఇళ్ళు కట్టుకోవడానికి ఇవ్వాలని అన్నారు. తుడిమెల్ల వెంకటయ్య మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదలకు ఉన్నచోటనే వారికి పట్టాలు మంజూరు చేయాలని అన్నారు. మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకొని ఇళ్ల పట్టాల కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

కేఎల్‌యూ విద్యార్థినులకు అభినందనలు

విశాలాంధ్ర-తాడేపల్లి : గత నెల 26న డిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని పరేడ్ నిర్వహించిన కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీకి చెందిన ఎన్‌సీసీ విద్యార్థినులను వర్సిటీ ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖర రావు, విద్యార్థి సంక్షేమ విభాగ ఇంచార్జి డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్‌లు అభినందించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖర రావు మాట్లాడుతూ తమ వర్సిటీలో ఉన్న ఎన్‌సీసీ 22 ఆంధ్రా బెటాలియన్‌కు చెందిన ఆర్.మాన్యశ్రీ తమ వర్సిటీలో బీటెక్ కంప్యూటర్ సైన్స్ హానర్స్ తృతీయ సంవత్సరం చదువుతుండగా, 10 ఆంధ్రా బెటాలి యన్‌కు చెందిన అప్పికట్ల దీప్తి కూడా బీటెక్ కంప్యూటర్ సైన్స్ హానర్స్ తృతీయ సంవత్సరం చదువుతున్నట్లు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సమక్షంలో వీణ వాయించి ప్రసంశలు పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో వర్సిటీ ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ కె.రాజశేఖర రావు, ప్రో వీసీ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విధ్యార్థి సంక్షేమ విభాగ ఇంచార్జి డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, 10 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ లెఫ్టినెంట్ పావని తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడ,
M.A. No. 191 to 192 of 2024.

Sl. No.	Case No.	F.A. No.	Petitioners/ Complainants	Respondent/ Opposite Party
1.	MA191/2024	228/2015	చేకూరి అనిత	Vs. మెస్సర్స్ విజయసారధి హౌసింగ్ ప్రై.లిం.రిప్ బై ఇట్స్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ అల్లాభక్షు&అనదర్.
2.	MA192/2024	177/2019	పెంత్యాల నాగేశ్వరరావు	Vs. Ditto

నోటీసు

మెస్సేర్సు విజయసారధి హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ బై ఇట్స్ మేనేజింగ్ డైరెక్టరు, సయ్యద్ అల్లాభక్షు, తండ్రి సయ్యద్ రసూల్, డోర్ నెం.6-11-42, అయ్యప్ప కాంప్లెక్సు, ఫస్ట్ ఫ్లోరు, 11/1, అరండల్ పేట, గుంటూరు 522002 అండ్ అనదర్.

ఈ పైన తెలుపబడిన పిటిషన్ దార్లకు లోగడ AP State Consumer Disputes Reddressal Commissionలో ప్రతి ఒక్కరికి రూ. 25000/-లు (Twenty Five Thousand) చొప్పున Deposit చేసి ఉన్నారు. కావున పైన తెలిపిన ప్రతి పిటిషన్దారుకు ఒక్కొక్కరికి రూ. 25000/-లు (ఇరవై ఐదు వేల రూపాయలు) చొప్పున అమౌంటును డ్రా చేసుకొనుటకు పర్మిషన్ ఇవ్వవలసినదిగా Honourable A.P. State Commission, Vijayawada వారికి పర్మిషన్ పిటిషన్లు పెట్టుకొని ఉన్నారు. Hon'ble A.P. State Commission, Vijayawada వారి ఉత్తర్వుల ప్రకారం గౌరవనీయులైన కమీషనర్ విజయవాడ వారి సమక్షములో ది.20.03.2025 ఉ॥గం॥10.30ని॥లకు మీహాజరు నిమిత్తం వాయిదా వేయబడినది.

కావున సదరు తేదీన మరియు సమయానికి స్వయంగా లేదా మీ న్యాయవాది ద్వారా గాని Hon'ble AP State Consumer Disputes Reddressal Commission, 1వ ఫ్లోర్, సాయిటవర్స్, సిరీస్ కంపెనీ ప్రక్కన, కానూరు, విజయవాడ వారి సమక్షంలో హాజరు కావలసినదిగా మీకు ఇందు మూలముగా తెలియపరచడమైనది. లేని యెడల మీ పరోక్షముగా విచారింపబడి తీర్మానించబడునని (కోర్టు ఉత్తర్వులు ప్రకారము) తెలియజేయడమైనది.

K. SREE RAMA MURTHY
Adcocate Vijayawada-520003
(Counsel for Petitioners), Cell No: 9246473270

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు సిటీ, కోబాల్ట్‌పేట, 3వ లైను, హౌస్ నెం.6-58-19రు కాపురస్తులు బొడ్డు అమర్ నాథ్ గారి భార్య బొడ్డు అంజనాదేవి (సెల్: 9493243512)గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది, నా క్లయింటు పేరిట గుంటూరు సిటి, ఏటి అగ్రహారం 10వ లైను బాపతు డి.నెం.132/డి నందలి చ.గ.88లు స్థలము అందలి డోరు.నెం.26-34-22/5ఎ, అసిస్మెంట్ నెం.43525రుగా గల ఆర్.సి.సి దాబాయిల్లు కలదు. సదరు భూమి ఆమె పేరిటకు ది.16-08-2017న కోలవెన్ను వెంకట రమణరావు గారి నుండి విక్రయ దస్తావేజు నెం.**4898/2017**రుగా నల్లపాడు సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడినది.కాగా, పైన పేర్కొన్న దస్తావేజునకు లింకు దస్తావేజులు అయినటువంటి ద.నెం.**920/2005** (విక్రయ దస్తావేజు-నల్లపాడు ఎస్ఆర్ఓ), ద.నెం.**169/1996** (విక్రయ దస్తావేజు నల్లపాడు ఎస్ఆర్ఓ) మరియు ద.నెం.**8214/1986**(విక్రయ దస్తావేజు-గుంటూరు ఎస్ఆర్ఓ) ఒరిజినల్స్‌ను ఒక కవరులో పెట్టుకుని ది.29-01-2025న ఏటి అగ్రహారం 10వ లైను నుండి గుంటూరు జిల్లా రిజిస్ట్రారు ఆఫీసునకు టూవీలర్‌పై వెళ్లుచుండగా పోయినవి.సదరు లింకు దస్తావేజులు ఒరిజినల్స్ ఎవరికైనా దొరికిన యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ తెలియజేయగలరు. అలాగే సదరాస్తి విషయమై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన ప్రచురితమైన తేది నుండి 15 రోజులలోగా తెలియజేయగలరు.

సయ్యద్ ఆసిఫ్ అలీ, అడ్వకేట్,
కోబాల్ట్‌పేట, గుంటూరు.సెల్ : 93941 55522

CHANGE OF NAME

I, **SHAIK SHAMIM SULTANA BEGUM** (Old Name), W/o. **Shaik Jilani**, Resident of Door No.4-33, Pedakurapadu Village and Mandal, Palnadu District - 522402, Andhra Pradesh. I have changed my name as **SHAIK SHAMIM SULTHAN** (New Name) W/o. **Shaik Jilani**. Hereafter my name is known as **SHAIK SHAMIM SULTHAN** (New Name) W/o. Shaik Jilani.

CHANGE OF NAME

I, **SHAIK JILANY** (Old Name), S/o. **Shaik Nagul Meera**, Resident of Door No.4-33, Pedakurapadu Village and Mandal, Palnadu District - 522402, Andhra Pradesh. I have changed my name as **SHAIK JILANI** (New Name) S/o. **Shaik Nagul Meera**. Hereafter my name is known as **SHAIK JILANI** (New Name) S/o. **Shaik Nagul Meera**.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరుసిటీ, శ్యామలా నగర్ 11వ లైను ఎక్స్‌టెన్షన్, డోర్.నెం.9-11-677, కాపురస్తులు పోలూరు బుచ్చి రెడ్డి గారి కుమారుడు మల్లా రెడ్డి(సెల్:6281438684) గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు మేనల్లుడైన బెంగుళూరు సిటీ, జె.పి. నగర్ ఫస్ట్ పేజ్, ఆర్.వి. డెంటల్ కాలేజ్ దగ్గర, 5వ క్రాస్, 32 మెయిన్, డోర్.నెం.142 కాపురస్తులు భవనం శ్రీమన్నారాయణ రెడ్డి@శ్రీమన్నారాయణ్ గారు ది.23-07-2017న పార్టీషన్ దస్తావేజు నెం.6257/2017 యస్.ఆర్.ఓ.నల్లపాడు ద్వారా వారి కుటుంబ సభ్యులు చేసుకున్న పార్టీషన్ రీత్యా దిగువ షెడ్యూలు ఆస్తి నాక్లయింటు మేనల్లుడుకు సంక్రమించినది. నాక్లయింటు మేనల్లుడు బెంగుళూరులో నివాసం వుండటం వలన ఒరిజినల్ దస్తావేజులను నాక్లయింటు అయిన పోలూరు మల్లారెడ్డికి ఇవ్వడం జరిగినది. సదరు దస్తావేజులు జిరాక్స్ నిమిత్తం వెళుతున్నప్పుడు దిగువ ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు దస్తావేజు అనగా సేల్ అగ్రిమెంట్ కమ్ జి.పి.ఏ దస్తావేజు నెం.7850/2006 ఎక్కడో పోయినది. సదరు దస్తావేజు కొరకు నాక్లయింటు ఎంత వెతికిననూ దొరికి యుండలేదు. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికినయెడల నాకు గానీ, నాక్లయింటుకు గానీ అందజేయగలరని, ఎవరైనా సదరు దస్తావేజును ఉపయోగించి ఎట్టి అన్యాక్రాంతములు, వగైరాలు జరిపినయెడల నాక్లయింటు తీసుకొను చట్టపరమైన చర్యలకు బాధ్యులు కాగలరని, దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన క్లయిములు, తనఖాలు, సెక్యూరిటీలు వగైరాలు ఉన్నయెడల దిగువ చిరునామాకు వ్రాత పూర్వకముగా 10రోజులలో తెలియజేయగలరు. గడువులోగా ఎటువంటి క్లయిములు రానియెడల దిగువ షెడ్యూలు ఆస్తి నిష్పేచి ఆస్తిగా భావించబడును.

షెడ్యూలు:గుంటూరు డి॥, నల్లపాడు సబ్.డి॥, అంకిరెడ్డిపాలెం గ్రామ డి.నెం.23/బి. యం.5-98సెంట్లలో యం.1-99 శెంట్లు వి.జి.టి.యం ఉడా వారి ప్లాను దాఖలా ప్లాట్ నెం.528లో చ.గ. 202లు ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు. తూర్పు:**ప్లాట్ నెం.507 హద్దు, అ.55లు, **దక్షిణం:**ప్లాట్ నెం.508 & 527 హద్దు, అ.33లు, **పడమర:**ప్లాట్ నెం.529 హద్దు, అ.55లు, **ఉత్తరం:** అ.40లు వెడల్పు రోడ్డు.

వి. ఇందిర ప్రియ నాగ దర్శిని, అడ్వకేట్
జె.కె.సి. కాలేజి రోడ్డు, గుంటూరు సిటీ. సెల్: 8074094461

ఐపీ పెట్టిన చిట్స్ వ్యాపారికి 21వరకు రిమాండ్

విశాలాంధ్ర-నరసరావుపేట: నరసరావుపేటలో దశాబ్దాలుగా సాయి సాధన చిట్స్, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ పట్టణ ప్రజలను, ఖాతాదారులను నమ్మించిన పాలడుగు పుల్లారావు పథకం ప్రకారం సుమారు రూ.200 కోట్ల మేర సొమ్ముకు ఐపి దాఖలు చేశారు. ఖాతాదారులు ఆయనపై గుంటూరు, నరసరావుపేట పోలీస్‌స్టేషన్లో కేసులు నమోదు చేశారు. ఇప్పటికే గుంటూరు పట్టాభిపురం పోలీస్‌స్టేషన్లో లొంగిపోయిన పుల్లారావును, నరసరావుపేట కోర్టుకు సోమవారం పోలీసులు తీసుకువచ్చారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య కోర్టుకు తీసుకురాగా జిల్లా కోర్టు న్యాయమూర్తి పుల్లారావుకు ఈనెల 21 వరకు రిమాండ్ విధించింది. పోలీసులు తిరిగి ఆయనను గుంటూరు తరలించారు. సాయి సాధన చిట్ ఫండ్స్ లో లక్షలకు లక్షలు చిట్స్, డిపాజిట్లు చేసిన ఖాతాదారులు లబోదిబోమంటున్నారు.

విద్యుత్ వైరు చోరీ

విశాలాంధ్ర-దాచేపల్లి : గ్రామీణ మండలంలోని మాదినపాడుకు చెందిన వ్యవసాయ బోర్ల నుంచి విద్యుత్ వైర్లను సోమవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. 40కు పైగా బోర్లకు సంబంధించిన రాగి తీగెను దుండగులు చోరీ చేసినట్లు రైతులు తెలిపారు.

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎంఈవో

విశాలాంధ్ర-చిలకలూరిపేట: విశ్రాంత ఉపాధ్యాయుడు నుంచి లంచం తీసుకుంటూ చిలకలూరిపేట ఎంఈవో సోమవారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఏసీబీ ఏఎస్పీ మహేంద్రమత్తే వివరాలు ప్రకారం పట్టణానికి చెందిన చల్లా వెంకట శ్రీనివాసరావు ఆర్‌వీఎస్ సీవీఎస్ హైస్కూల్‌లో సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుడుగా 37 సంవత్సరాలు పనిచేసి గత ఏడాది జులై 31వ తేదీన రిటైర్డ్ అయ్యారు. ఆయనకు ఆర్జిత సెలవులు, ఇతర బకాయిల కింద రూ.8.22 లక్షలు రావాల్సి ఉంది. దీనికి సంబంధించి బిల్లు చేసేందుకు చిలకలూరిపేట మండల విద్యాధిశ్యాఖాధికారిగా ఉన్న కె లక్ష్మి రూ.30వేలు డిమాండ్ చేశారు. ఆర్‌వీఎస్ సీవీఎస్ హైస్కూల్‌లోనే జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మాజేటి వెంకట శ్రీనివాసరావుతో డబ్బులు చెల్లించాలని కోరారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ నేపథ్యంలో చల్లా వెంకట శ్రీనివాసరావు రూ.30వేలను మాజేటి వెంకట శ్రీనివాసరావుతో ఎంఈవో కె లక్ష్మికి ఆమె నివాసంలో అందజేశాడు. అదే సమయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి ఎంఈవో, ఆమెకు సహకరించిన మాజేటి వెంకట శ్రీనివాసరావును అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ సీఐలు నాగరాజు, మన్మదరావు, సురేష్, సుబ్బారావు సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఫ్రీడం ఫైట్ డాక్యుమెంటరీ చిత్రంగా వీరస్థలి తెనాలి

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి సిగ్నేచర్స్ సిరీస్ పేరుతో తెనాలి చరిత్రను దృశ్యరూపంగా చిత్రీకరించిబోతున్నట్లు దర్శకులు కనపర్తి రత్నాకర్ చెప్పారు. తెనాలి చరిత్ర ఆధారంగా రూపొందించిన చ్చినెరం వీరస్థలి తెనాలి ఉత్తమ డాక్యుమెంటరీగా ఎంపికయ్యిందన్నారు. హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో చిత్ర దర్శకుడు రత్నాకర్ అవార్డు అందుకున్నారన్నారు. టాలెంట్ ఎక్స్ప్రెస్ కార్యాలయంలో నిర్వహించిన సభకు పట్టణ రంగస్థల కళాకారుల సంఘం తెనాలి వర్కింగ్ ప్రెసిడెంట్ గరికపాటి సుబ్బారావు, సహజకవి అయినాల మల్లేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని, దర్శకుడు రత్నాకర్, నటీనటులు పాల్గొన్నారు. ఫెడరేషన్ తెనాలి నాయకులు పుట్టా పున్నయ్య, దర్శకుడు రత్నాకర్, నటీనలను సన్మానించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు మునిపల్లి శ్రీకాంత్, మేకల సుబ్బారావు, సభ్యులు దేవరపల్లి నాగరాజు, భూషణం, అత్తోట సంజయ్, దేవరపల్లి రవికిరణ్ పాల్గొన్నారు.

ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు రూ.25 వేలు అందజేత

విశాలాంధ్ర-నరసరావుపేట : ముప్పాళ్ళ గ్రామం వద్ద ఆదివారం ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పరామర్శించి మృతుల కుటుంబ సభ్యులకు తక్షణ సాయంగా రూ.25 వేలు అందజేశారు. మృతులు మధిర గంగమ్మ(53), మధిర సామ్రాజ్యం(65), తేనెపల్లి పద్మావతి(49), చక్కెర మాధవి(29) వీరంతా వ్యవసాయ కూలీలనీ వారికి తక్షణ ప్రభుత్వ సాయంగా మట్టి ఖర్చుల నిమిత్తం నగదును పంపిణీ చేశామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఆర్డీవో ఇన్‌చార్జి రమణ కాంత్ రెడ్డి, ముప్పాళ్ళ తహశీల్దార్ భవాని ప్రసాద్ తదితరులు ఉన్నారు.

అన్నవాహికలో ఇరుక్కున్న రూపాయి నాణెం తొలగింపు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మూడేళ్ల బాలుడు మింగిన రూపాయి నాణాన్ని అత్యాధునిక పద్ధతిలో ఎండోస్కోపితో వైద్యులు తొలగించిన సంఘటన సోమవారం డాక్టర్ ముప్పాళ్ల హనుమంతరావు ఆసుపత్రిలో జరిగింది. పట్టణానికి చెందిన ఓ మూడేళ్ల బాలుడు ఆడుకుంటూ ఆదివారం రాత్రి రూపాయి నాణెం మింగాడు. రెండో రోజు మలంలో అదే పోతుందిలే అని కుటుంబ సభ్యులు భావించి ఊరుకున్నారు. బాలుడికి కడుపు నొప్పి ఎక్కువ కావడంతో సోమవారం ఆసుపత్రికి తీసుకువచ్చారు. రూపాయి నాణెం బాలుడి అన్న వాహికలో ఇరుక్కుపోయినట్లు గుర్తించిన గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్య నిపుణుడు డాక్టర్ ముప్పాళ్ల బలరామ కృష్ణతేజస్వి ఎండోస్కోపి విధానంలో నాణాన్ని తొలగించారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-తుళ్లూరు : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల స్థలాలు కల్పించాలని కోరుతూ తుళ్లూరు గ్రామ సచివాలయ కార్యదర్శికి దరఖాస్తు ఫారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, నియోజకవర్గ కార్యదర్శి కంభంపాటి దేవునిదయ, తోకల అనురాధ, సోమయ్య, మేరిరాణి, నూకాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకోవాలి

విశాలాంధ్ర-పెదకాకాని : ఈ నెల 27న కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికలు సందర్భంగా సోమవారం పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయములో పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో మాజీ నీటి పారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మిర్చి యార్డ్ చైర్మన్ మన్నవ సుబ్బారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉమా మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామం నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

విడదల రజినిపై కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం ఇంటిపైన దాడి, హత్యయత్నం కేసులో మాజీ మంత్రి విడ దల రజని, ఆమె మరిది విడదల గోపి కారకు లని, 2022లో జరిగిన కేసుల్లో ముద్దాయిలుగా చేర్చాలని కోరుతూ నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ని కలసి వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రావు సుబ్రమణ్యం వివరాలు తెలిపారు.

ఉచిత కంటి, దంత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-తెనాలి : బిసి కాలనీలోని పట్టణ రంగస్థల కళాకారుల భవనంలో సోమవారం రోటరీ క్లబ్ వైకుంఠపురం, ఈదర రామారావు చారిటబుల్ ట్రస్ట్, పట్టణ రంగస్థల కళాకారలు సంఘం తెనాలి వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య మరియు దంత వైద్య పరీక్షలు ఈ నెల 12వ తేదీన జరుగుతాయని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ రంగస్థల కళాకారుల సంఘం యొక్క సభ్యులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారికి కావలసిన కళ్ళజోళ్ళు, ఆపరేషన్లు, మందులు కూడా ఉచితంగా పొందవచ్చని చెప్పారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకోదలచిన సభ్యులందరూ వారి కుటుంబ సభ్యులకు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని చెప్పారు. నేడు (11వ తేదీ మంగళవారం) బి.సి. కాలనీలోని కళాకారుల భవనంలో పేర్లు నమోదు చేయించుకోవలసిందిగా చెప్పారు. కార్యక్రమంలో కళాకారుల సంఘం అధ్యక్షురాలు బుర్రా జయలక్ష్మి, ఈదర వెంకట పూర్ణచంద్, రోటరీ క్లబ్ సభ్యులు ఈదర శ్రీనివాసరావు, రామారావు, డి.మురళీకృష్ణ, చెరుకుమల్లి సింగారావు, గరికపాటి సుబ్బారావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ అన్నదానం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల అమావాస్య తర్వాత జరిగే అన్నదాన కార్యక్రమం సోమవారం జరిగింది. ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పందేటి మాట్లాడుతూ భక్తుల సహకారంతో ప్రతి నెలలో అమావాస్య తర్వాత వచ్చే సోమవారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల కోటేశ్వరరావు, ట్రస్ట్ ప్రతినిధులు నంగళం ప్రసాద్, కటారి విష్ణుమూర్తి, జూట్రు ఏడుకొండలు, దుంపల సోములు, కగ్గా శ్రీనివాసరావు, గండికోట అచ్చయ్య, జి.మురహరిరావు, ఆర్.వెంకటేశ్వరరావు, డోగిపర్తి శ్రీహరిరావు, గుండా రామాంజనేయులు, పెరుమాళ్ళు సుబ్రహ్మణ్యం, శివరాం బాబాజీ, రెడ్డి వీర రాఘవులు, పంచల శివన్నారాయణ, నంద్యాల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నిర్మూలిద్దాం

విశాలాంధ్ర-నూజెండ్ల : జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని మోడల్ స్కూలు, కస్తూర్బా గాంధీ పాఠశాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉష, పద్మజ, ఆరోగ్య శాఖ ఆదిలక్ష్మి, కుసుమలత, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్‌ను సందర్శించిన ఎన్నికల పరిశీలకులు కరుణ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన వి.కరుణ సోమవారం మధ్యాహ్నం కలక్టరేట్ ను సందర్శించారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఎన్నికల పరిశీలకుల వారికి పుష్పగుచ్ఛం అందించి నామినేషన్ల స్వీకరణ, ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై వివరించారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన ప్రకాశంజిల్లా, ఒంగోలు సిటీ కాపురస్తులు బూసిరాజు గోవిందుగారి కుమారుడు వెంకటేష్ గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి 1)గుర్రం సంపత్ కుమార్, 2) వుండవల్లి శ్రీనాగవీర్, 3)పర్వతనేని శ్రీధర్ చౌదరి గార్లు ది.19-10-2015న చిల్కా బోడియ్య గారి వద్ద నుండి విక్రయ దస్తావేజు నెం.14873/2015 యస్.ఆర్.ఓ. మంగళగిరిలో రిజిష్టర్ కాబడిన రీత్యా గుర్రం సంపత్ కుమార్ వగైరా గార్లకు సంక్రమించి ఆ తదాది సర్వ సంపూర్ణ హక్కుభుక్తములతో అనుభవించుచున్న ఆస్తిని బహిరంగపరచగా నా క్లయింటు కొనుగోలుచేయుటకు సిద్ధపడియున్నారు. కావున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, తనఖాలు, తాకట్లు, కోర్టుజప్తులు, ఇతర క్లయిములు వగైరా వున్న యెడల ఈ ప్రకటన తేది నుండి 15 రోజులలోగా నాకు గాని, నా క్లయింటుకు గాని వ్రాతపూర్వకమైన ఆధారాలతో తెలియజేయగలరు. గడువు లోగా ఎట్టి క్లయిములు రానియెడల షెడ్యూలు ఆస్తి నిష్పేచిఆస్తిగా భావించి నాక్లయింటు సదరు మేకల రఘురాములు గారి వద్దనుండి సక్రమమైన విక్రయ దస్తావేజును పొందగలరని తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు షెడ్యూలు ఆస్తిని గాని, నా క్లయింటు హక్కులను గాని బైండుచేయ జాలవు.

షెడ్యూలు:పల్నాడు డి॥, నరసరావుపేట రి.డి॥, అమరావతి సబ్ డి॥ యిలాకా యండ్రాయి శివారు, చావపాడు గ్రామ పంచాయితి ఏరియాలోచేరిన చావపాడు గ్రామం తాలూకు డి.నెం.181/ఏ1రు మింజుమలె య.0-44సెంట్ల శేరి మెరక భూమికి **హద్దులు. తూర్పు:**చిల్కా ఆదియ్య గారి భూమి హద్దు,**దక్షిణం:**చిల్కా కోటేశ్వరరావు గారి భూమి హద్దు,**పడమర:**చిల్లా బోడియ్య గారి భూమి హద్దు, **ఉత్తరం:**సర్కారు డొంక హద్దు.

కె.యన్.యం. కిషోర్, అడ్వకేట్
బృందావన్ గార్డెన్స్, 3వ లైను,గుంటూరు. సెల్: 9848570106

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 342 / 2023

Between :
Union Bank of India, Main Branch, Guntur City,Rep. by its Authorised Officer/Manager. ...Applicant
AND
M/s.Royal Enterprises, Rep. by its Prop. Kancharla Venkata Rama Rao & Others. ...Dependents

To,
D-1:M/s.Royal Enterprises, Rep. by its Prop. Kancherla Venkata Naga Rama Rao, O/o. Door No. 11-146A/30, Shop No.1, Apparao Complex, Saida Colony, Gorantla, Guntur.
D-2: Kancherla Venkata Naga Rama Rao, S/o. Venkateswarlu,
D-3:K. Syamala, C/o. Kancherla Venkata Naga Rama Rao, Both are R/o.Flat No. 501, Siri Grishma Nivas, Chaitanyapuri Main Road, Guntur-522 007.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act.1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file Written statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **01-04-2025** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

సారూ... కర్నూలుకు బస్సు నడపరూ..!

విశాలాంధ్ర-దాచేపల్లి : మాచర్ల నుంచి కర్నూలుకు వెళ్ళే ఎక్స్‌ప్రెస్ బస్సును నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. దాన్ని రద్దు చేయడంతో వారంతా తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. రెండు దశాబ్దాల నుంచి నడుస్తున్న ఈ బస్సును నష్టాల సాకుతో ఏడాదికి పైగా ఆర్టీసీ అధికారులు నిలిపివేశారు. మాచర్ల నుంచి నేరుగా 210 కిలోమీటర్ల దూరంలో ఉన్న కర్నూలుకు వెళ్ళే ఈ బస్సును నడపక పోవడంతో విద్యార్థులు, వివిధ శాఖల ఉద్యోగులు, సాధారణ ప్రయాణికులు నానా తంటాలు పడుతున్నారు. ఇది లేకపోవడంతో నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులు మాచర్ల నుంచి యర్రగొండపాలెం, అక్కడి నుంచి దోర్నాల, మళ్ళీ అక్కడి నుంచి కర్నూలుకు బస్సుల్లో ఎక్కుతూ, దిగుతూ వెళ్ళాల్సి వస్తోందని వాపోతున్నారు. ఈ బస్సును తిరిగి నడపాలని మాచర్ల ఆర్టీసీ అధికారులకు రాత పూర్వకంగా విన్నవించారు. అదేవిధంగా గతేడాది నవంబరు నెల 22న నిర్వహించిన డయల్ యువర్ డీఎం ప్రోగ్రాంలో కూడా ఈ బస్సును మళ్ళీ నడపాలని 33 మంది ప్రయాణికులు కోరారు. అయినప్పటికీ బస్సును నడపకపోవడంతో పాటు దాని కోసం ఇచ్చిన ఎన్నో అర్జీలు కూడా బుట్టదాఖలు చేసినట్లు ప్రయాణికులు భావిస్తున్నారు. ఇప్పటికైనా బస్సును నడిపి తమకు మేలు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. దీనిపై ఆర్టీసీ మాచర్ల డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి విశాలాంధ్రతో మాట్లాడుతూ ఆ బస్సును కూడా త్వరలో పెట్టి మాచర్ల నుంచి కర్నూలుకు ఖచ్చితంగా నడుపుతామని భరోసా ఇచ్చారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు అండగా సీపీఐ

విశాలాంధ్ర-మంగళగిరి : అర్హులైన నిరుపేదలందరికీ ఇంటి నివేశ స్థలాలు ఇవ్వాలని కోరుతూ లబ్ధిదారులతో కలిసి సచివాలయంలో అడ్మిన్లకు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరపతయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ అర్జీలను అందజేశారు. సోమవారం మంగళగిరి పట్టణంలోని కొత్తపేట ఒకటో వార్డు సచివాలయం, రత్నాల చెరువు 12వ సచివాలయాలలో లబ్ధిదారులతో కలిసి ఇంటి నివేశన స్థలాలు ఇవ్వాలని అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా చిన్ని, అన్నవరపు మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని వారన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇల్లు వేసుకుని నివసిస్తున్న వారికి పట్టాలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే నూతక్కి గ్రామంలో సచివాలయ అడ్మిన్‌కు సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, పంతగాని మరియదాసు, నూతక్కి శాఖ కార్యదర్శి షేక్ మదీనా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావులు నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ అర్జీలను సచివాలయం అడ్మిన్‌కు అందజేశారు. ఆయా కార్యక్రమాలలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, గంజి పట్టాభి, బత్తూరి మోహనరావు, సీపీఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'విజ్ఞాన్'కు జాతీయ స్థాయిలో స్వయం ఎన్‌పీటీఈఎల్ 'ఏఏ' గ్రేడ్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూని వర్సిటీకు ఐఐటీ మద్రాస్ విడుదల చేసిన జాతీయస్థాయి స్వయం ఎన్‌పీటీఈఎల్ ర్యాంకింగ్స్‌లో 'ఏఏ' గ్రేడ్ లభించిం దని యూనివర్సిటీ వీసీ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ సోమవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ స్వయం ఎన్‌పీటీఈఎల్ విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో జాతీయస్థాయిలో 100లోపు ర్యాంక్ సాధించి 'ఏఏ' గ్రేడ్‌ను సొంతం చేసుకుందన్నారు. ఎన్‌పీటీఈఎల్ నిర్వహించిన వివిధ రకాల కోర్సులలో విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన విద్యార్థులు పాల్గొని 2814 కోర్సు సర్టిఫికెట్లు సాధించారన్నారు. వీటిలో 51 మందికి టాపర్స్, 29 గోల్డ్, 271 సిల్వర్, 978 ఎలైట్, 1536 మంది సాధారణ ఉత్తీర్ణత సర్టిఫికెట్స్ సాధించారని వెల్లడించారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ వరుసగా 7వ సారి 100లోపు ర్యాంక్ సాధించిందని చెప్పారు. 'ఏఏ' గ్రేడ్ సాధించడానికి కృషి చేసిన టీం సభ్యులను విజ్ఞాన్స్ యూనివర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, వీసీ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు అభినందించారు.

అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయండి

హోంమంత్రి అనితకు చీఫ్‌విప్ జీవీ వినతి

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండకు అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరు చేయాలని హోంమంత్రి వంగలపూడి అనితకు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. అవసరమైన స్థలం కూడా సిద్ధంగా ఉందని, కావాల్సిన ఏర్పాట్లను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని, హోంశాఖ తరపున త్వరితగతిన అనుమతులు ఇప్పించాలని కోరారు. జీవీ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన హోంమంత్రి అనిత, పరిశీలించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. సోమవారం శ్రీశైలం వెళ్తూ మార్గమధ్యంలో వినుకొండలో ఆగిన ఆమెకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. జీవీ ఆంజనేయులు ఆహ్వానం మేరకు కొత్తపేటలోని ఆయన నివాసానికి వెళ్లారు. జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆమెకు సాదర స్వాగతం పలికారు. జీవీ ఇంట్లో అల్పాహారం స్వీకరించారు.

శారదకు శ్రీ సాయి సేవా భగవాన్ జాతీయ పురస్కారం

విశాలాంధ్ర-వినుకొండ : పట్టణానికి చెందిన మనం ఫౌండేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శారదకు శ్రీ సాయి సేవా భగవాన్ ఉత్తమ జాతీయ పురస్కారం అవార్డును అందజేశారు. చిలకలూరిపేటకు చెందిన జై సాయి ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ పూసపాటి బాలాజీ ప్రతి సంవత్సరం ఆధ్యాత్మిక, భక్తి భావం, సామాజిక సేవతో పాటు సమాజం కోసం అవిశ్రాంతంగా శ్రమిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలిచే వారికి జై జై సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ సాయి సేవా భగవాన్ ఉత్తమ జాతీయ సేవా పురస్కారం అవార్డును అందజేస్తున్నారు. వినుకొండకు చెందిన మనం ఫౌండేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మతుకుమల్లి శారదకి చిలకలూరిపేటలో జై జై సాయి ట్రస్ట్ కార్యక్రమంలో జరిగిన సేవా పురస్కారం అవార్డును ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ పూసపాటి బాలాజీ మరికొందరు ప్రముఖులు డా. మతుకుమల్లి శారద ని శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రంతో పాటు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బాలాజీ , జాగృతి మండలి వ్యవస్థాపకురాలు పిడతల రమాదేవి, నవతరం పార్టీ అధ్యక్షురాలు కంచర్ల సుజాత, పర్యావరణ నిర్వహణ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, సయ్యద్ షకీల, ఎలమంచిలి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలపాటిని గెలిపించండి

విశాలాంధ్ర-తాడేపల్లి : కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను మొదటి ప్రాధాన్యత 1పై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ సోమవారం తాడేపల్లి పట్టణంలో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, యాదవ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్, కొర్రపాటి విజయ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర, తెనాలి : పట్టణంలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న పర్యవేక్షించారు. జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం మాట్లాడుతూ మాత్రలను పిల్లలకు ఏ విధంగా వేయాలో, దానియొక్క ప్రాధాన్యతక్రమాన్ని వివరించారు. కార్యక్రమంలో తెనాలి మలేరియా సహాయ అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి, సబ్ యూనిట్ అధికారులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర, దుగ్గిరాల : గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామాల్లోనే నివసించే పేదలకు ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని సీపీఐ నాయకులు కోరారు. దుగ్గిరాల రెవెన్యూ కార్యాలయం ఎదుట సోమవారం సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సమైక్య ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. తదుపరి తహశీల్దార్ ఐ.సునీతకు వినతిపత్రం అందజేశారు. తుమ్మపూడిలోని సచివాలయ కార్యదర్శి కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ గ్రామాలలో నివసించే పేదలకు మూడు సెంట్ల స్థలం, గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, నియోజకవర్గం యార్లగడ్డ శివయ్య, తుమ్మపూడి గ్రామ కార్యదర్శి షేక్ కరిముల్లా, వేములకొండ రమేష్ బాబు, మహిళా కార్యదర్శి లక్ష్మి, జ్యోతి, మౌనిక, చిలకమ్మ, విజయలక్ష్మి, ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

ముత్యాలంపాడులో ముమ్మరంగా రీ-సర్వే

విశాలాంధ్ర-మాచర్ల : పైలెట్ గ్రామంగా ఎంపిక చేసిన ముత్యాలంపాడులో రీ-సర్వే పనులు ముమ్మరంగా చేస్తున్నట్లు తహశీల్దార్ బి.కిరణ్ కుమార్ తెలిపారు. సోమవారం ముత్యాలంపాడు గ్రామాన్ని సందర్శించి జరుగుతున్న రీ-సర్వే పనులను ఆయన పరిశీలించారు. తహశీల్దార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో 818 ఎకరాల భూమి ఉందని, దానిలో 130 ఎకరాలు పట్టా భూమి కాగా, మిగలిన భూమి ప్రభుత్వ భూమిగా గుర్తించామన్నారు. డీటీ బత్తుల వాణి, రెవిన్యూ, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-దుగ్గిరాల : కంపెనీలు విక్రయించే వస్తువుల నాణ్యతపై సమస్యలను కంపెనీలు పరిష్కరించాలని, లేకుంటే వినియోగదారుల రక్షణ చట్టం ద్వారా నష్టపరిహారం ఎదుర్కోవాల్సి ఉంటుందని కెఎల్ యూనివర్సిటీ విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్ తెలిపారు. పెదకొండూరులో సోమవారం సిఎస్ఈ హానర్స్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి శ్రీకాంత్‌రెడ్డి, సమన్వయకర్త పి.సురేష్, వలంటీర్లను యూనివర్సిటీ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ కే రాజశేఖర్ రావు, ప్రొవిసిలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్రామ్, సిఎస్ ఈ హానర్స్ విభాగాధిపతి డాక్టర్ టి. పవన్ కుమార్ ఉన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా లగడపాటి వేణుగోపాల్ నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఉమ్మడి గుంటూరు-కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్న సీనియర్ అధ్యాపకులు లగడపాటి వేణుగోపాల్ తన నామినేషన్ దాఖలు చేశారు. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ నాగలక్ష్మీ కి తన నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను మధ్యతరగతి రైతు కుటుంబం నుంచి వచ్చానని, దాదాపు 36 సంవత్సరాలు అధ్యాపకునిగా సేవలు అందించినట్టు తెలిపారు. ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాలలో పర్యటించడం జరిగిందని, నిరుద్యోగులు, ప్రైవేట్ ఉపాధ్యాయులు, ప్రైవేట్ అధ్యాపకులు, న్యాయవాదులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నట్టు చెప్పారు. ఉపాధి లేక, ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వక పోవడం వలన నిరుద్యోగులు, చాలీచాలని వేతనాలతో ప్రైవేటు

వినుకొండ పారిశ్రామికాభివృద్ధిలో కీలకంగా లెదర్‌పార్కు

విశాలాంధ్ర-వినుకొండ : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా వినుకొండలో ఏర్పాటు కాబోతున్న లెదర్ పార్కు ఈ ప్రాంతానికి మేలు చేస్తుందని చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మళ్లీ నేషనల్ కంపెనీలతో కొలువుదీరనున్న లెదర్ పార్క్ ఇక్కడి పారిశ్రామిక ప్రగతిలో కీలకంగా మారనుందన్నారు. మండలం వెంకుపాలెం వద్ద లెదర్ పార్కు ఏర్పాటు కాబోతుందని తెలిపారు. సోమవారం అందుకు సంబంధించి కేటాయించిన భూముల్ని ఆయన పరిశీలించారు. వెంకుపాలెం వద్ద సర్వే నెంబర్ 1లో కేటాయించిన 98.20 ఎకరాల రెవెన్యూ పోరంబోకు భూములను మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలసి చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సందర్శించారు.

ప్రతి హామీని నిలబెట్టుకుంటాను : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర - గుడివాడ : ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడానికి ప్రతి రోజు వార్డులలో ప్రర్యటించనున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సోమవారం స్థానిక ధనియాలపేటలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజుతో కలసి ఎమ్మెల్యే వార్డులోని ప్రతి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో సమస్యల పరిష్కారానికి నాంది పలికామన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టే దిశగా కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్ల సమస్యను పరిష్కరించే దిశగా ఇప్పటికే చర్యలు తీసుకున్నాం, వేసవిలో నీటి ఎద్దడి లేకుండా కృషి చేస్తున్నామన్నారు. అమృత్ స్కీమ్ పథకంలో పెండింగ్‌లో ఉన్న పైప్ కనెక్షన్ల పనులు తక్షణమే ప్రారంభించాలంటూ మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అందరికీ అండగా కూటమి ప్రభుత్వం

ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

విశాలాంధ్ర - కంచికచర్ల : ప్రాణం నిలబెట్టే ఆసుపత్రులు నిజమైన దేవాలయాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య అన్నారు. సోమవారం కంచికచర్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదిత్య స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ప్రైవేటు ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించకపోవడంతో పేదలకు వైద్య సేవలు అందలేదని విమర్శించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని, ముఖ్య మంత్రి చంద్రబాబు ఆధునిక ఆలోచనలతో వైద్య రంగంలో ప్రాముఖ్యత కలిగిన ఆరోగ్యశ్రీని ముందంజలో ఉంచుతామన్నారు. ఆదిత్య హాస్పిటల్ నిర్మించి 24 గంటలు సేవలందించాలనే ఆలోచన అభినందనీయమని హాస్పిటల్ ప్రతినిధులు డాక్టర్ కొత్త అశోక్ నాయుడు,డాక్టర్ ఇక్కుర్తి శివ ప్రీతి, సిబ్బందిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు, వేమ వెంకటరావు కూటమి నేతలు పాల్గొన్నారు.

సహచర విద్యార్థికి ఆర్థికసాయం

విశాలాంధ్ర - విస్సన్నపేట టౌన్ : అనారోగ్యంతో బాధ పడుతున్న సహచర విద్యార్థికి మిగిలిన విద్యార్థులు కలసి ఆర్థిక సాయం అందజేశారు. ఏలూరు జిల్లా చింతలపూడి మండలం శెట్టి వారిగూడెం గ్రామానికి చెందిన కొట్టె రంజిత్‌కుమార్ స్థానిక వికాస్ పాఠశాలలో చదువుకుంటున్నారు. ఇటీవల అనారోగ్యానికి గురవ్వగా, చేసిన పరీక్షల్లో సదరు విద్యార్థి ఎముక క్యాన్సర్ వ్యాధికి గురైనట్లు వైద్యులు నిర్ధారించారు. అత్యంత ఖరీదైన వైద్య సేవలు అవసరమై ఉన్న విషయాన్ని తెలుసుకున్న వికాస్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు, ఉద్యోగులు, యాజమాన్యం కలసి రూ.1,70,000ల నగదు నుపోగు చేసి, పాఠశాల కరస్పాండెంట్ ఎన్.వేమనకుమారికి అందజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ గోపి, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, ఇన్‌చార్జి చెన్నకేశవరెడ్డి, విద్యార్థులు ఈ సాయాన్ని బాధిత విద్యార్థి కుటుంబసభ్యులకు అందించారు.

విద్యార్థులు ఆర్థిక క్రమశిక్షణ అలవర్చుకోవాలి

యూబీఐ డిప్యూటీ రీజనల్ హెడ్ హరీష్ బేతా

విశాలాంధ్ర - విజయవాడ (కృష్ణలంక) : రానున్న పరీక్షల దృష్ట్యా ఉంచుకొని భారత ప్రభుత్వం పీఎం మోదీ విద్యార్థులతో నిర్వహించిన పరీక్షా పేచర్చ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసార ప్రదర్శనను సోమవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విజయవాడ ప్రాంతీయ కార్యాలయాన్ని స్థానిక ప్రసాదంపాడులోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పీఎం దేశంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులతో చర్చించి పరీక్షలకు ముందు ఒత్తిడిని అధిగమించేందుకు వారికి ప్రేరణాత్మక చిట్కాలను నిర్వాహకులు వివరించారు. ఈ సందర్భంగా యూబీఐ డిప్యూటీ హెడ్ హరీష్‌బేతా మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిమితంగా ఉపయోగించటం, వాతావరణ మార్పులపై అవగాహన, నాయకత్వ లక్షణాలపై కూడా ఏంపీ సూచనలిచ్చినట్లు తెలిపారు. విద్యార్థులంతా తమ కెరీర్‌లో సలహాలను పాటించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులు కూడా చిన్నతనం నుంచే పొదుపు అలవాటు, ఆర్థిక క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు.

టిడ్కో కాలనీ సమస్యలు పట్టించుకోండి

విశాలాంధ్ర - గుడివాడ : పట్టణంలోని టిడ్కో కాలనీలో రోజు రోజుకు పెరిగిపోతున్న సమస్యల పరిష్కారానికి బిజెపి అధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించి కాలనీలోని చెత్తను తొలగించినట్లు బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) తెలిపారు. సోమవారం స్థానిక టిడ్కో కాలనీలో ప్రజా సమస్యలు తెలుసుకుని స్వచ్ఛభారత్ కార్యక్రమం చేసి ఆ సమస్యలను మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేశామని బిజెపి పట్టణాధ్యక్షుడు ఆర్‌కె తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కొన్ని రోజులుగా టిడ్కో కాలనీలో చెత్తాచెదారం పెరిగిపోయి డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందన్నారు. దీని వల్ల ఈ ప్రాంతంలో దోమలతో, దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. పందులు సంచారం విపరీతంగా పెరిగిపోయిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రోజు పట్టణంలో ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని మునిసిపల్ అధికారులకు ఆదేశాలు జారిచేసిన పట్టించుకోవడం లేదన్నారు. ముఖ్యంగా చెత్తను వేయడానికి ప్రతి ఇంటికి డస్టుబిన్నులు ఇవ్వాలన్నారు. ఈ ప్రాంతంలో ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేకంగా క్యాంపులు నిర్వహించి ప్రజలను అనారోగ్యాల బారిన పడకుండ కాపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మోర్చా నాయకులు బోనం గోపిక, ఎస్సీ మోర్చా నాయకులు దేవర పల్లి చిన్న, నాయకులు లంక రాంబాబు, రిట, చరణ్, రాజు, టిడ్కో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

విద్యుత్ సదుపాయాలపై త్వరలో విచారణ

విశాలాంధ్ర కథనానికి అధికారుల స్పందన

విశాలాంధ్ర - విస్సన్నపేట : విద్యుత్ సదుపాయం కల్పించకుండానే బిల్లు వసూలు చేస్తున్న విషయమై 'కనెక్షన్ ఇవ్వలేదు...అయినా బిల్లు పంపారు' శీర్షికతో సోమవారం విశాలాంధ్ర పత్రికలో కథనం ప్రచురితమైన విషయం పాఠకులకు విదితమే. ఈ కథనంపై విద్యుత్‌శాఖ అధికారులు స్పందించారు. మండలంలో 140 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి పరికరాల ఏర్పాటును విజయవాడకు చెందిన ఒక సంస్థకు కాంట్రాక్టుగా అప్పగించినట్లు ఏఈ ఎస్.విజయభాస్కర్ తెలిపారు. సదరు కాంట్రాక్టు సంస్థ కొందరు రైతులకు ఈ పరికరాలు ఏర్పాటు చేయకుండా ఉన్నతాధికారులకు తమ నివేదిక ఇవ్వటంతో రైతులకు బిల్లులు జారీ అయినట్లు తెలిసిందన్నారు. సదరు విద్యుత్ సదుపాయ కల్పనలో నెలకొన్న సమస్యలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టనున్నట్లు నూజివీడు డివిజన్ స్థాయి ఉన్నతాధికారులు తెలిపారు. విస్సన్నపేట మండలంలో మరికొందరు రైతులు కూడా ఇదే తరహాలో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు సమాచారం.

ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర -విస్సన్నపేట టౌన్ : ప్రైవేటు టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్ (పీఎల్‌టీఏ) తరపున కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు విస్సన్నపేట మండలం కొండపర్వకు చెందిన సామాజిక కార్యకర్త బొట్ల శివసత్యనారాయణ సోమవారం తన నామినేషన్ దాఖలు చేశారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో అత్యల్ప వేతనాలపై పనిచేస్తున్న విద్యావంతులైన యువతకు న్యాయం చేయాలని, నిరుద్యోగ యువతను ప్రభుత్వం ఆదుకోవాలనే డిమాండ్ల సాధనకు తమ సంఘం పనిచేస్తోందన్నారు. స్వచ్ఛభారత్ తరహాలో అవినీతి రహిత స్వచ్ఛ రాజకీయాలే లక్ష్యంగా తాను పోటీలో ఉన్నానని తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్ రాజ్యాంగ విరుద్ధం

విశాలాంధ్ర - కూచిపూడి : ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్ రాజ్యాంగ విరుద్ధమని అఖిల భారతమాలసంఘాల జేఏసీ చైర్మన్, ఉప్పులేటిదేవి ప్రసాద్, సమతా సైనిక దళ్ దక్షిణ భారత దేశ అధ్యక్షులు షాన్ రేంజర్లరాజేష్ అభిప్రాయ వ్యక్తం చేశారు. కృష్ణాజిల్లాలోని మొవ్వ మండల అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ సభలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. కూచిపూడిపెదపూడి వర్తక సంఘ కళ్యాణ మండపంలో జరిగిన ఈ సభలో ప్రసంగిస్తూ అన్నదమ్ముల్లా కొనసాగే మాల, మాదిగలను విభజించి స్వార్థరాజకీయాలకు పాలకులు వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. రాజ్యాంగానికి విఘాతం కలిగించే ఏచర్యనైనా దళితులంతా ఏకమై ఐకమత్యంగా తిప్పికొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ఉపాధ్యక్షులు జి రామారావు, మొవ్వ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, అంబేద్కర్ వాదులు జార్జి ముల్లర్, సుబ్రహ్మణ్యం, అంబేద్కర్ సభ్యులు పాల్గొన్నారు. తొలుత కూచిపూడి సెంటర్లో మీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఊరేగింపుగా సభకు తరలివచ్చారు.

రైతులు పథకాలను సద్వినియోగంచుకోవాలి

విశాలాంధ్ర - గన్నవరం : రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగించుకోవాలని గన్నవరం మండల వ్యవసాయ అధికారి రజిని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని ఆధునీకరణ చేయటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు 14 అంకెల ఆధారు తరహాలో యూనిక్ ఐడిని నమోదు చేసుకోవాలని తెలిపారు. దీని వల్ల రైతులకు ఉపయోగాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పియం కిసాన్ అన్నదాత, పంటల బీమా పంట గిట్టుబాటు ధర పెట్టుబడులు ఎరువులు సబ్సిడీ, రుణాలు ఈ పథకం ద్వారా వస్తాయన్నారు. నమోదు కు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, లేదా 1 బి, ఆధారు జిరాక్స్, ఆధార్‌లింక్ అయిన ఫోన్‌నెంబర్‌తో పథకాన్ని రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. రైతులు తప్పని సరిగా ఈ పథకాన్ని నమోదు చేసుకోవాలని కోరారు.

నులిపురుగుల మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర - ఘంటసాల : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ఘంటసాలపాలెం గ్రామంలోని అంగన్వాడీలు, పాఠశాలల్లో చిన్నారులకు, విద్యార్థులకు నులి పురుగుల నివారణకు ఆల్బండాజోల్ మాత్రలు సోమవారం పంపిణీ చేశారు. ఘంట సాల పాలెం పిహెచ్సి డా. నిఖిత ప్రసాద్, ఎం. పి. హెచ్ఓ. పిబి భాస్కర్, ఏ.ఎన్ఎం. సునీత, ఎం. పీ. హెచ్ఏ.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ విజిలెన్స్ ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - కంచికచర్ల : కంచికచర్ల మండలంలో విద్యుత్ వినియోగదారులు గృహాలు, వాణిజ్య సముదాయాల పై విద్యుత్ శాఖ విజిలెన్సు అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ విద్యుత్ తనిఖీ లో విజిలెన్స్ ఎస్ ఈ .శ్రీ బి. విజయ కృష్ణ ,ఈఈ శ్రీ విజయ కుమారి ఆధ్వర్యంలో అధికారులు 42 బృందాలుగా ఏర్పడి 25 42 గృహ సర్వీసులు, 450 వాణిజ్య సముదాయాలు తనిఖీ చేశారు.వాటిలో 324 సర్వీసులకు అదనపులోడు 414 మొత్తానికి రూ.8,28,000 విధించారు. విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని, విద్యుత్ చౌర్యం చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగితే ఈ క్రింది.9440812362. 9440812363, 8331014951 సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ విద్యుత్ విజిలెన్స్ తనిఖీలలో విజయ వాడ రూరల్ ఈఈ శ్రీ ఎం. వసంతరావు, ఇబ్రహీంపట్నం డిఈఈ కె.వై. కొండలరావు, కంచికచర్ల ఏఈ. బి. దిబ్బయ్య, విజయవాడ రూరల్ డివిజన్ పరిధిలోని డిఈఈలు, ఏఈలు, జేఈలు, లైన్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భం గా విద్యుత్ ప్రమాదాల నివారణ చర్యలకు కొన్ని సూచనలు తెలియజేశారు.

విశాలాంధ్ర

కృష్ణా మిల్క్ వజ్రోత్సవ సంబరాలు

విశాలాంధ్ర - విస్సన్నపేట టౌన్ : కృష్ణా మిల్క్ యూనియన్ వజ్రోత్సవాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా విస్సన్నపేట విజయ పాలకేంద్రంలో సోమవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షురాలు నెక్కళపు వాణిశ్రీ పాలు విక్రయిస్తున్న మహిళలకు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు. యూనియన్ పాడి రైతులకు అందిస్తున్న పలు పథకాలను ఈ సందర్భంగా ఆమె వివరించారు. కార్యక్రమంలో తిరువూరు పాలశీతలకేంద్రం మేనేజర్ సాంబశివమూర్తి, పలువురు మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - విస్సన్నపేట టౌన్: త్వరలో జరుగనున్న పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉపాధ్యాయసంఘం నాయకులు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేయటం అభినందనీయమని విస్సన్నపేట ప్రముఖుడు కెవి.నాగేశ్వరరావు(వైభవ్) అన్నారు. మండలంలోని నరసాపురం గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సోమవారం యుటిఎఫ్ ఉపాధ్యాయసంఘం సమకూర్చిన పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి బిసిహెచ్.సూర్యనారాయణ, మండల కార్యదర్శి మురళీకృష్ణ, విస్సన్నపేట ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ నరసింహారావు, పాఠశాల ప్రిన్సిపల్ ఎంబిడి.శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ఆలపాటి విజయమే లక్ష్యంగా ప్రచారం

విశాలాంధ్ర - గన్నవరం : త్వరలో జరగనున్న ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ భారీ విజయం సాధించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని గన్నవరం నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు వడ్రాణం హరిబాబునాయుడు పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గ మండల కమిటీల నాయకులతో నిర్విరామంగా సమావేశాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సమాయత్తం చేస్తున్న ఎన్డీఏ కూటమి నాయకులు గన్నవరం గ్రామంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న వారిని కలిసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రచార కరపత్రాన్ని అందజేసి మొదటి ప్రాధాన్యత ఓటును ఆలపాటికి వేయాలని, భారీ మెజారిటీతో ఆలపాటిని పెద్దల సభకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోట వీరబాబు మాట్లాడుతూ విద్యావంతుడు, వినయశీలి, ప్రజా సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉన్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజారి టీతో గెలిపించాలని తెలిపారు. ప్రతి ఒక్కరు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి బాబురావు, గన్నవరం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ, క్లస్టర్ ఇంచార్జి తంగిరాల శ్రీనివాసరావు ,ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాకవి క్షేత్రయ్య ఆరాధన ఉత్సవం

విశాలాంధ్ర - కూచిపూడి : మహాకవి క్షేత్రయ్య ఆరాధ్యదైయమైన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవాలయంలో మూడు రోజుల పాటు జరిగే కళ్యాణోత్సవాలు సోమవారం ప్రారంభమైయ్యాయి. దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణలో నిర్వహించే ఈ కార్యక్రమాలకు కార్యనిర్వహణాధికారి ఎస్ వి సుబ్బారావు సారధ్యం వహిం చారు. అర్చక స్వాములు దీవి సీతారామ హనుమాన్, దీవి వంశీ మోహన్ మంత్రోచ్చరణుల మధ్య మంగళ వాయిద్యాల నడుమ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రయ్య చిత్రపటం వద్ద కూచిపూడి సంగీత కళాకారిణి ఏలేశ్వరపురాధికశిష్యురాలు, అర్చక స్వామి కుమార్తె దీవి గోదాకృష్ణ శ్రీషణ్ముఖయోగద వేణుగోపాలుని సన్నిధిలో గ్రామస్తుల సమక్షంలో క్షేత్రయపదాలనుఆలపించి అభినందనలు పొందింది.

నులిపురుగులతో మానసిక, ఆరోగ్య సమస్యలు

కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర - విజయవాడ (కృష్ణలంక) : నులి పురుగులున్న పిల్లలు, కిశోర బాలల్లో రక్త హీనత, పోషకాల లోపాలకు కారణమవుతాయని, అందుకే అందరూ ఆల్బెండజోల్ మాత్రను తీసుకోవాని జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.లక్ష్మీశ తెలిపారు. స్థానిక గవర్నర్‌పేట చుండూరు వెంకటరెడ్డి నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలలో జరిగిన జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో సోమవారం కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులకు స్వయంగా అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నులిపురుగులు వల్ల వివిధ శారీరక సమస్యలతో పాటు మానసిక, ఆరోగ్య సమస్యలు వచ్చి చదువుపై ప్రబావం చూపుతాయన్నారు. ఇంకా ఎవరికైనా వివిధ కారణాల వల్ల మాత్రలు అందకపోతే ఈనెల 17వ తేదీన మాత్రలు ఇవ్వనున్నట్టు తెలిపారు. నులిపురుగులు సక్రమణాన్ని తగ్గించేందుకు డివార్మింగ్‌కు అదనంగా పాటించాల్సిన విజయాలను కూడా వివరిస్తూ పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా.సుహాసిని, డీఈవో సుబ్బారావు, ఐసీడీఎస్ పీడీ శ్రీలక్ష్మి, కార్యక్రమ ఇన్‌చార్జి డా.మాధవి, హెచ్ఎం సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కృష్ణలంక ఏపీఎస్ఆర్ఎంసీ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు ఆల్బెండ జోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ మాత్ర లు చిన్నారులకు రక్తహీనతను సమస్య ఎదురుకాకుండా ఉపయోగపడతాయని ఆమె వివరించారు.

ఉత్తమ హాస్య నాటికగా ఆవేశంలో ఆనందం

విశాలాంధ్ర - విజయవాడ కల్చరల్ : సుమధుర కళా నికేతన్ హాస్య నాటికల పోటీలలో ఉత్తమ ప్రదర్శనగా మల్లాది క్రియేషన్స్, హైదరాబాద్ వారి ఆవేశంలో ఆనందం నాటిక ఉత్తమ బహుమతి అందుకుంది. సందేశంతో పాటు హాస్యం ప్రధానంగా నగరంలో నవ్వుల జల్లులు వర్షింపచేస్తూ ఆహూతులను నవ్విస్తూ ఆహ్లాదపరుస్తూ మూడు రోజులపాటు పి బి సిద్దార్థ కళాశాలలో జరిగిన నాటికల పోటీల్లో విజేతలుగా ఇ వి ఎస్ కళా సమితి, విజయవాడ వారి దంత వేదాంతం ద్వితీయ ఉత్తమ, భద్రం ఫౌండేషన్ వెల్ ఫేర్ సొసైటీ, విశాఖపట్నం వారి దొందు దొందే నాటిక తృతీయ ఉత్తమ ప్రదర్శనగా నిలిచాయి. మద్దుకూరి ఆర్ట్ క్రియేషన్స్, చిలకలూరి పేట వారి మా ఇంట్లో మహాభారతం, సహృదయ, ద్రోణాదుల వారి వర్క్ ఫ్రం హోమ్ నాటికలు ప్రత్యేక జూరీ బహుమతులు పొందాయి. ఉత్తమ దర్శకుడుగా వాసుదేవరావు(ప్రేమ పిచ్చి), ఉత్తమ రచయితగా మల్లాది రవికిరణ్(ఆవేశంలో ఆనందం), ఉత్తమ నటిగా లహరి(వర్క్ ఫ్రం హోమ్), ఉత్తమ నటుడిగా ఎ అర్జున్(ఆవేశంలో ఆనందం), ప్రోత్సాహక బహుమతులు పి రమేష్ బాబు(దంత వేదాంతం), కె కుమారి(దొందు దొందే), ఉత్తమ ఆహార్యం పి శ్రీధర్(మా ఇంట్లో మహాభారతం), ఉత్తమ సంగీతం సురభి ఎం నాగరాజు(దంత వేదాంతం) బహుమతులు అందుకున్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఎస్ కె మిశ్రో, సుబ్బరాయశర్మ, కోట శంకరరావు వ్యవహరించారు. అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్, డి రామ కోటేశ్వరరావు, కోనేటి సుబ్బరాజు, పి మురళీకృష్ణ, రావి వెంకటరావు, సుమధుర అధ్యక్షులు సామంతపూడి నరసరాజు, డాక్టర్ ఎం సి దాస్ తదితరులు బహుమతుల ప్రదానం చేసి అభినందించారు. పర్యవేక్షణ సుమధుర ప్రధాన కార్యదర్శి పసుమర్తి విజయభాస్కర శర్మ, హెచ్ వి ఆర్ ఎస్ ప్రసాద్, డి కైలాసరావు, పి సూర్యనారాయణమూర్తి, బోడి ఆంజనేయరాజు, పసుమర్తి శివరామ కుమార్ తదితరులు సమర్థవంతంగా చేశారు.

నులిపురుగుల నివారణ కార్యక్రమం

విశాలాంధ్ర - కూచిపూడి : మొవ్వ, నిడు మోలు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల పరిధిలోని 16 సచివాలయాలలో సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు. మొవ్వ పిహెచ్ సి వైద్యాధికారులోఒకరైన డాక్టర్ కూచిపూడి జిల్లా పరిషత్ హై స్కూల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే మరొక వైద్యాధికారిణి డాక్టర్.సిహెచ్. మహిత మొవ్వలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారితో పాటు ప్రధానోపాధ్యాయులు జీవి సత్యప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ బి విజయ కుమార్, సచివాలయ సిహెచ్ఓ ఉందికే దివ్య, ఏఎన్ఎం డి వసుంధర ఉపాధ్యాయులు ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటిని గెలిపిద్దాం

విశాలాంధ్ర - కంచికచం ్ల: ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్నఆలపాటిరాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈనెల 27న జరగబోయే పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని కంచికచర్ల పట్టణ పరిధిలో గల జిల్లా పరిషత్ హై స్కూల్, అక్షర డిగ్రీ కాలేజ్,ఎన్టీఆర్ జూనియర్ కాలేజ్, ఏకత్వ స్కూల్స్ లను మండల టిడిపి పార్టీ అధ్యక్షు లు కోగంటి బాబు తో కలిసి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు సోమవారం సందర్శించి అధ్యాపకు లతో సమావేశం నిర్వహించి ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా కృష్ణ గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కి తమ ఓట్లు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అధ్యాపకులను ఆయన కోరారు. విద్యా రంగం పటిష్టతగా ఉండాలి అంటే మనం ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించుకోవాలని అన్నారు. సకల జనుల శ్రేయస్సు ఎన్డీఏ కూటమి ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు సీనియర్ పార్టీ నాయకులు గుత్తరత్నం,టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావు, పుల్లగూర బాబు, బుడ్డి సూర్య ప్రకాష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రొంపిచర్ల శ్యాము, వాసు బద్రె, షేక్ మస్తాన్, పఠాన్ బాజీ ఖాన్,వేల్పుల శివ,ఏకత్వ స్కూలు డైరెక్టర్ అమర నేనీ సింధూర, ప్రిన్సిపాల్ సూర్యవతి, అక్షర కాలేజ్ కరస్పెండెంట్ కాసరగడ్డ రామారావు, జిల్లా పరిషత్ హై స్కూల్ ఎన్టీఆర్ కాలేజ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

గంజాయి నిందితులు అరెస్టు

విశాలాంధ్ర - తిరువూరు : పలు ప్రాంతాలకు గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులను తిరువూరు పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ కె సత్యనారాయణ తెలిపిన వివరాలు ప్రకారం

తన సిబ్బంది తో కలిసి తిరువూరు పట్టణ శివారు సంత సమీపంలో ఉన్న ఆంధ్రా, తెలంగాణా బోర్డర్ చెక్ పోస్ట్ వాహనాలను తనిఖీ చేయుచుండగా కొంత మంది వ్యక్తులు రెండు ద్విచక్ర వాహనాలపై తెలంగాణా నుండి తిరువూరు వైపు వస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో ఒకడు వాహనాన్ని వెనుకకు తిప్పుకొని పారిపోగా మరో ద్విచక్ర వాహనంపై ఉన్న ముగ్గురు వ్యక్తులు జుంజునూరి సింహాద్రి. చావలరాజు తమ్మిరాజు, మద్దిరాల లోకేష్‌లను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. సీలేరు ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తుల దగ్గర 250 గ్రాముల గంజాయిని కొనుగోలు చేసి తిరువూరులో అమ్ముటకు వస్తుండగా అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసి తిరువూరు కోర్టులో హాజరుపరిచినట్లు చెప్పారు. ముగ్గురు నిందితులకు 21వ తేదీ వరకు కోర్టు రిమాండ్ విధించడం జరిగిందన్నారు. ఈ కేసులోని ముగ్గురు ముద్దాయి లపై రౌడీ షీట్ లు నమోదు చేశామని, స్టేషన్ పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సత్యనారాయణ హెచ్చరించారు.

బేతు రామ్‌మోహన్ లోటు తీర్చలేనిది

విశాలాంధ్ర - విజయవాడ (గాంధీనగర్) : కాపుల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయటమే కాకుండా వారి సమస్యలు పరిష్కరించటానికి నిరంతరం అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి, కులమతాలకు తీతంగా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటు నేను ఉన్నా అంటూ ముందుకు వచ్చే బేతు రామ్ మోహనరావు లేని లోటు తీర్చలేనిదని పలువురు నాయకులు అవేదన వ్యక్తం చేశారు.ఈనెల 08న మహా కుంభమేళాకు వెళ్ళి అక్కడ హార్ట్ ఎటాక్ రావటంతో అక్కడే మృతి చెందిన ఐక్య కాపునాడు అధ్యక్షులు బేతు రామ్ మోహనరావు సంతాప సభ సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో అల్ ఇండియా జైహింద్ పార్టీ,ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ అధ్వర్యంలో నిర్వహించారు.ముందుగా రెండు నిముషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం జరిగిన సభలో ఆల్ ఇండియా జై హింద్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నాగిరెడ్డి దశరథ రామిరెడ్డి, జి.ఫణి రాజు ప్రతి ఒక్కరికి అత్యంత సన్నిహితంగా ఉంటూ పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలపై కలసి పోరాటం చేసేవారన్నారు. రోడ్డు భద్రత విషయంలో ప్రభుత్వానికి, రవాణా శాఖ అధికారులతో కలసి ప్రజల్లో అవగాహన కల్పించటానికి నిరంతరం కృషి చేశారన్నారు.అటువంటి వ్యక్తి అకస్మాత్తుగా మృతి చెందటం తమకు ఎంతో తీరనిలోటు అన్నారు.వారి కుటుంబానికి తాము అండగా ఉంటామని వారు తెలియజేశారు.

'స్పోర్ట్స్ డేటా గేమ్‌థాన్'ను ప్రారంభించిన ఎఫ్ఐఎఫ్ఎస్

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్: స్పోర్ట్స్ టెక్‌లో భారతదేశాన్ని గ్లోబల్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫాంటసీ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో డ్రీమ్11 సమర్పనలో స్పోర్ట్స్ ఏఐ ఛాలెంజ్ 'స్పోర్ట్స్ డేటా గేమ్‌థాన్'ను ప్రారంభించింది. ఈ గేమ్‌థాన్‌లో ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్‌ల నుండి విద్యార్థి జట్లు పాల్గొంటాయి. ఇందులో పాల్గొనే వారు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సందర్భంగా రోజువారీ ఫాంటసీ స్పోర్ట్స్ ఫార్మాట్‌లో పోటీపడతారు. ఈ సందర్భంగా ఎఫ్ ఐ ఎఫ్ ఎస్ డైరెక్టర్ జనరల్ జాయ్ భట్టాచార్య మాట్లాడుతూ "స్పోర్ట్స్ డేటా గేమ్‌థాన్ యొక్క మొదటి ఎడిషన్‌ను ప్రారంభించడానికి మేము సంతోషిస్తున్నా మన్నారు. మా ప్రయత్నానికి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈ గేమ్‌థాన్‌లో ప్రధానంగా యువతరం పోటీ పడటం పట్ల మేము సంతోషిస్తున్నామ"ని అన్నారు.స్పోర్ట్స్ డేటా గేమ్‌థాన్' అనేది ఆవిష్కరణకు ప్రోత్సాహక వేదికగా మారడంతో పాటు భారతదేశాన్ని స్పోర్ట్స్ టెక్నాలజీలో ప్రపంచ నేతగా ఎదగడమే లక్ష్యంగా ముందుకు తీసుకెళ్లనుందన్నారు. ఈ తరంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న స్పోర్ట్స్ అనలిటిక్స్ రంగంలో యువ ప్రతిభను పెంపొందించడంతో గేమ్‌థాన్ అభిమానుల భాగస్వామ్యాన్ని పునర్నిర్వచించడానికి అత్యాధునిక సాంకేతికత, డిజిటల్ కంటెంట్ అనుసంధానం చేసే విశిష్టమైన వ్యవస్థను పెంపొందిస్తుందన్నారు.

మొక్కజొన్న పొలాన్ని పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

విశాలాంధ్ర - చల్లపల్లి : మొక్కజొన్న విత్తనాలు మొలకెత్తని వైనంపై వ్యవసాయశాఖ అధికారులు సోమవారం సంబంధిత పొలాన్ని పరిశీలించారు. నడకుదురు గ్రామంలో రైతు, సర్పంచ్ గొరిపర్తి సురేష్ సాగుచేస్తున్న రెండున్నర ఎకరాల పొలాన్ని వ్యవసాయశాఖ ఏడీఏ ఎస్. శ్యామల, ఏవో జి.సాయిసింధు సందర్శించారు. మొలకెత్తని విత్తనాల కారణంగా నష్టపోయిన రైతుకు తగు న్యా యం చేసేందుకు కృషిచేయనున్నట్లు అధికారులు తెలిపారు. క్షేత్ర పరిశీలన, రైతు ఫిర్యాదులపై తమ నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని చెప్పారు.

మంచి కోసం పనిచేసే వారిని గెలిపించాలి

- ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి

విశాలాంధ్ర - గుడివాడ : ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మకమైన తీర్పుతో ప్రజలకు మంచి చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వ ప్రగతికి పట్టభద్రులు మద్దతు గా నిలవాలని ఉమ్మడి కృష్ణ,గుంటూరు జిల్లాల పట్టభద్రుల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక వికెఆర్, వియన్‌బి ఇంజనీరింగ్, గుడ్లవల్లేరులోని ఇంజనీరింగ్ కళాశాలలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావులతో ఈనెల 27వ తేదీన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలల్లో పట్టభద్రులుకూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలింపిచాలని విజ్ఞప్తి చేశారు.

పేదలకు ఇళ్ల స్థలాలు, నిర్మాణానికి రుణాలివ్వాలి

- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి

విశాలాంధ్ర - గుడివాడ : పేదలకు ఇళ్ళస్థలాలు ఇళ్ళ నిర్మాణల కోసం సీపీఐ అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తాహశీల్ధార్ కార్యాల యాల వద్ద సోమవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ గుడివాడ నియోజవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో పట్టణ పేదలకు 1సెంటు చొప్పన గ్రామీణ ప్రాంతలలో 1సెంటున్నర ఇళ్ళ పట్టాలు ఇచ్చారని, అవి ఊరు బయట, సదూరంగా నివాసయోగంకాని ప్రాంతాలలో ఇచ్చారన్నారు. అందులో ఇప్పటి వరకు ఇళ్ళు చూపలేదన్నారు. అనాడే సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘాలు ఒకసెంటు భూమి నివాసానికి ఏమాత్రం సరిపోదని చెప్పారని అన్నారు. నేడు టిడిపి ప్రభుత్వం ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో 3సెంట్లు, పట్టణాల్లో 2సెంట్లు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇచ్చిన మాటను నిలబెటుకుని 1సెంటు ఉన్నవారికి 2సెంట్లు 1సెంటున్నర ఉన్న వారు 3సెంట్లు ఇవ్వాలని, గృహ నిర్మాణనికి రు.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అనతరం తాహశీల్ధార్ వాసిరెడ్డి రామకోటేశ్వరరావుకు విన్నతి ప్రతాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహకార్య దర్శి చింతలూరి సత్యనారాయణ, ఏఐటియుసి నాయకులు జి.నాగశేషు, పి.రంగారావు, సభ్యులు కె.వెంకన్న, పి.జ్యోతి, మలేశ్వరి, సర్వస్వతి పాల్గొన్నారు.

రామకోటేశ్వరరావుకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ఘంటసాల : మండల పరిధిలోని శ్రీకాకుళం శివారులోని సూర్పనేనిపాలెంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన తోడేటి రామకోటేశ్వరరావును ప్రముఖ పారిశ్రామికవేత్త కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ కోటేశ్వరరావు త్వరగా కోలుకోవాలని ఆయన కుటుంబానికి అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని, ట్రీట్మెంట్ నిమిత్తం కొంత ఆర్థిక సహాయం అందించారు. విక్కుర్తి రాంబాబు, పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీనివాసరావు, బొప్పన పవన్, పోతన ఆంజనేయులు, పోతన కాకులేశ్వరరావు, అంబటి నాగరాజు, కొండవీటి ఏడుకొండలు, కొల్లిపర పద్మాకర్, పోతన రవి, తిరుమలశెట్టి బోసు, బత్తుల గణేష్, తోడేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మెడిసిన్ విద్యార్థికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కూచిపూడి : విశాఖపట్నంలోని గాయత్రి విద్యాసంస్థలలో మెడిసిన్ మూడవ సంవత్సరం చదువుతున్న గిరిజన విద్యార్థి కందుల పవన్ భాస్కర్(మొవ్వ).కి పిఎం శ్రీ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లెక్కల ఉపాధ్యాయురాలు, మేకా (కోనేరు) రాణి, కోనేరు లక్ష్మణ దంపతులు 40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆ పాఠశాల పూర్వపు విద్యార్థి అయిన పవన్ భాస్కర్‌లోని ప్రతిభను గుర్తించి బార్లపూడిగ్రామ మాజీ సర్పంచ్, లెక్కల టీచర్ మామగారైన కోనేరురాజేంద్రప్రసాద్(బుల్లి బాబు) తొలి సంవత్సరం 1. 35 లక్షల రూపాయలు, రెండవ సంవత్సరం 40 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన ఇటీవల మరణించగా ఆసత్సాంప్రదాయాన్ని కుటుంబ సభ్యులు కొనసాగించే కార్యక్రమంలో భాగంగా ఈ ఆర్థిక సహాయాన్ని ఆ విద్యార్థికి అందజేశారు.

స్టీల్ గ్రిల్‌కు విరాళం

విశాలాంధ్ర - ఘంటసాల : మండల కేంద్రమైన ఘంటసాల లో వేంచేసి యున్న శ్రీ బాల పార్వతి సమేత జగదీశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ భద్రావతి సమేత భావనా ఋషి స్వామి వారి దేవాలయ ముఖమండపమునకు స్టీల్ గ్రిల్ నిమిత్తము ఆలయ కమిటీ చైర్మన్ అందే జగదీష్ కు రూ 51,116 వేలు దేవాలయ కమిటీ సభ్యులు మురుగుడు నాంచారయ్య వారి ధర్మపత్ని లక్ష్మి వారి కుమారుడు యోగేంద్ర అనుపమలు రూ 51, 116 వేలు విరాళంగా దేవాలయ కమిటీ చైర్మన్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ జగదీష్ మాట్లాడుతూ ఈ గ్రిల్ పూర్తి చేయుటకు సుమారు 4.5 వేలు ఖర్చు అగుచుండగా రూ 2.5 లక్షలు దాతలు విరాళంగా ఇచ్చారన్నారు 2 లక్షల ముఖమండపమునకు స్టీల్ గ్రిల్ పని పూర్తి చేయుటకు దాతలు సహకరించారని, త్వరిత గతిన ముఖమండపం స్టీల్ గ్రిల్ పని పూర్తి చేస్తామని, భక్తులు విరాళం ఇచ్చి సహకరించగలరని ఆలయ కమిటీ చైర్మన్ అందే జగదీష్ పేర్కొన్నారు.

జనవాణిలో ఎమ్మెల్యే మండలి అర్జీల స్వీకరణ

విశాలాంధ్ర - అవనిగడ్డ : ప్రజల నుండి జనవానిలో శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ అర్జీలు స్వీకరించారు జన సేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ఆదేశాల మేరకు మంగళగిరిలోని జన సేన పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం "జనవాణి - జనసేన భరోసా" కార్యక్రమంలో బుద్ధప్రసాద్ పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు మండలి అర్జీల పరిష్కారం కోసం వాటిని సంబంధిత శాఖల వారీగా ప్రభుత్వ సహకారంతో పరిష్కారం చేస్తామని అర్జీదారులకి భరోసా ఇచ్చారు.

జనసేన సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - తిరువూరు : ఈనెల 16వ తేదీన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో జిల్లాలోని ఏడు పార్లమెంటరీ నియోజకవర్గాల్లో నియోజకవర్గస్థాయి సమన్వయకర్తలు మండల అధ్య క్షులు గ్రామ పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించ నున్నట్లు తిరువూరు నియోజకవర్గ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల నాయకులు జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఈ సభకు భారీ ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం జిల్లా పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అధ్యక్షతన జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

CHANGE OF NAME

I, **VENKATA RAVEENDRANADH.S, S/o SRIRAMA MURTHY,** R/at D.No. 74-6/1-1A/1, Plot No.13, V.S.R. Road, Ayyappa Nagar, Vijayawada, NTR District, Andhra Pradesh-520007. I have changed my name from (Old Name) **VENKATA RAVEENDRANADH. S, S/o SRIRAMA MURTHY** to (New Name) **SETTI VENKATA RAVINDRANATH, S/o SETTI SREE RAMA MURTHY.** Hereafter, I shall be known as **SETTI VENKATA RAVINDRANATH** for all purposes.

IN THE COURT OF PRL CIVIL JUDGE (JUNIOR DIVISION): VIJAYAWADA
O.S.1182/2020

BETWEEN
Koppuravuri Lata Mangeshkhar
... Plaintiff
AND
Chitturi Srinivasarao S/o Pothuraju
Flat No. 402, Vijaya Residency, Gurunanak colony, Vijayawada-10
- Defendant

Defendant take suit summons in the above suit filed against you, by the plaintiff for realization of the suit amount of **Rs. 1,95,000/-** due under the promissory note and the said suit stands posted to **27-02-2025** for your appearance. Appear before the Hon'ble Court on that day at **10.30 A.M.**, personally or through an advocate. Else next step follows.
// By Order //

R.AMBARISHAIAH
Advocate for Plaintiff.

సర్టిఫికెట్లు పోయినవి

నాకు షేక్ సలీం (తండ్రి పేరు బాజి) పేరుతో విజయవాడ నుంచి **దీ.26.07.24వ తేదీన నెం.సి0964085** నెంబరు కలిగి **దీ.25.07.2034** వరకు అమలులో ఉండే ఇండియన్ పాస్‌పోర్టు, నేను చదువుకున్న ఇంటర్మీడియట్ పాస్ అయిన ఒరిజినల్ సర్టిఫికెట్ జిరాక్స్ తీసుకునేందుకు **దీ.06.02,25వ తేదీన ఉదయం 9.30**గంటల సమయంలో మా ఇంటి నుంచి వస్తుండగా, దారిలో చేజారిపోయినవి. ఇవి లభించినవారు ఈ క్రింది చిరునామాకు అందజేసిన ఎడల తగిన పారితోషికం ఇవ్వబడును.

షేక్ సలీం, తండ్రి పేరు షేక్ బాజి,
విస్సన్నపేట, ఫోన్ : **9848571615**

దివాకర్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర -విజయవాడ (చిట్టినగర్): సీపీఎం సీనియర్ నాయకులు కార్మికనేత దివాకర్‌కు సోమవారం మిల్క్ ప్రాజెక్ట్ ఎదురు కార్యాలయం వద్ద దివాకర్ 21వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ విజయవాడ నగరంలో దివాకర్ కార్మికులకు అనేక ట్రేడ్ యూనియన్ లను ఏర్పాటు చేశారని అండగా నిలిచారని, సీపీఐ(ఎం) నగర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారని, కేరళలో జన్మించినా... కమ్యూనిస్టు ఉద్యమానికి చేరువై, విజయవాడ వించిపేటలో నివాసమంటూ, ప్రజలతో సాదరంగా ఉంటూ, ఉద్యమాన్ని బలపరిచారని, పార్టీ నిర్మాణాన్ని పెంచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు రామరాజు, స్థానిక నాయకులు బత్తుల గోపిరెడ్డి, కే జీవరత్నం, కుందనాల శేషుమణి, వీ నారాయణ, దివాకర్ కుమారుడు పుతియాదత్ రాజేష్, నీరూ, రుక్మిణీ దివాకర్ పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తల సమావేశం

విశాలాంధ్ర-గంపలగూడెం : అలవికాని, అమలుకాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వలన ప్రజల తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల. స్వామిదాస్ అన్నారు. సోమవారం జరిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడే వారికి ఎప్పుడూ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పార్టీ పదవులు సంబంధించి 29 విభాగాలకు నియామకాలు నియమించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు చెరుకు నర్సారెడ్డి జెడ్పీటిసి సభ్యులు కోట. శామ్యూల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌బి కోచ్‌లతో శాతవాహన ఎక్స్‌ప్రెస్

విశాలాంధ్ర - విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ-సికింద్రాబాద్- విజయవాడ మధ్య నడిచే రైలు నం.12713/12714 శాతవాహన ఎక్స్‌ప్రెస్ ఇప్పుడు ఉన్న ఐసిఎఫ్ కోచ్‌ల స్థానంలో ఆధునిక లింకే హాఫ్‌మన్ బుష్ (ఎల్‌హెచ్‌బి) కోచ్‌లతో నడుస్తుందని రైల్వే అధికారులు ప్రకటించారు. ఈ కోచ్‌ల ప్రయోజనాలు మెరుగైన ప్రయాణ అనుభవం కోసం మెరుగైన కుషనింగ్, ఎయిర్ సస్పెన్షన్ సిస్టమ్‌లు, విశాలమైన విండోలతో సమర్థతాపరంగా రూపొందించబడిన సీట్లు. అధిక వేగంగా వెళ్ళినా ప్రమాదం ఉండదు. ఆధునిక ఇంటీరియర్స్, మెరుగైన వెంటిలేషన్,నాయిస్ తగ్గింపు ఫీచర్లు ప్రీమియం ప్రయాణ అనుభవాన్ని అందిస్తాయి.ఈకోచ్‌లు వలన యాంటీ-క్లైంబింగ్ టెక్నాలజీ,మెరుగైన క్రాష్‌వర్తినెస్‌తో సహా అధునాతన భద్రతా లక్షణాలతో రూపొందించబడ్డాయి, పట్టాలు తప్పే ప్రమాదాన్ని తగ్గించడం, ప్రయాణీకుల రక్షణకు భరోసా ఉంటుంది.హాట్ బఫే కారు పూర్తిగా ఎయిర్ కండిషన్‌తో ఇండక్షన్ ఫ్లేమ్ వంటతో ఇన్‌స్టాల్ చేయబడింది, ఆటోమేటిక్ ఫైర్ డిటెక్షన్ సప్రెషన్ సిస్టమ్‌తో అందించబడింది.ఈ సందర్భంగా డివిజన్ డివిజనల్ నరేంద్ర ఎ పాటిల్ మాట్లాడుతూ ఎల్‌హెచ్‌బి కోచ్‌ల ప్రవేశంతో శాతవాహన ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికులు సురక్షితమైన, సాఫీగా, మరింత ఆనందదాయకమైన ప్రయాణాన్ని అనుభవించవచ్చు.ఈ చౌరవ భారతీయ రైల్వేలు దాని మౌలిక సదుపాయాలను,రోలింగ్ స్టాక్‌ను ఆధునీకరించడానికి నిబద్ధతతో ఉందన్నారు.రాబోవు రోజుల్లో సాంకేతిక పురోగమనాలు, సర్వీస్ అప్‌గ్రేడ్‌ల ద్వారా ప్రయాణీకుల భద్రత, సౌలభ్యం సామర్థ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.

విద్యా, సామాజిక సేవా రంగాల్లో పీఆర్టీయూ

విశాలాంధ్ర - విజయవాడ: రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, మరో వైపు ఉపాధ్యాయ సేవాదళ్ పేరు తో ఎన్నో విద్యా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ డెమొక్రటిక్ పిఆర్టీయు ఉపాధ్యాయ సంఘం కీలక పాత్ర పోషించటం అభినందనీయమని ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు కె.వి శివారెడ్డి అన్నారు. పిఆర్టియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథి గా విచ్చేసిన కె.వి శివారెడ్డి మాట్లాడుతూ సమాజం లో ఉపాధ్యాయులకు గౌరవాన్ని పెంచడానికి శక్తి వంచన లేకుండా డిపిఆర్‌టియు నాయకులు కృషి చేస్తున్నారన్నారు. ఆవిర్భావ దినోత్సవానికి విశిష్ట అతిధి గా విచ్చేసిన ఏపీ జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.విద్యాసాగర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఉపాధ్యాయు జీవన ప్రమాణాలను పెంచడానికి వారికి అన్ని రకాల అవకాశాలు కల్పించడానికి. విశిష్ట అతిధి విచ్చేసిన ఇంటర్నేషనల్ లయన్ నాయకులు మూల్పురి ఉపేంద్ర మాట్లాడుతూ ఉపాధ్యాయ సమాజానికి గర్వకారణంగా ఉపాధ్యాయ సేవాదళ్ ఎదిగిందని వరుసగా ఐదు సార్లు జిల్లా కలెక్టర్‌తో ప్రత్యేక పురస్కా రాలు స్వీకరించటం దీనికి నిదర్శనం అన్నారు . సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ డి శ్రీను మాట్లాడుతూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఆయా లకు నూతన వస్త్రాలను చేయడం ప్రతిభ వంతులను పేద విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్లు అందజేసే సేవా కార్యక్రమం నిర్వహించామన్నారు. శివారెడ్డి, విద్యాసాగర్‌కు ఘన సన్మానం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వందలాది మంది ఉపాధ్యాయుల సమక్షంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో.రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి. పి. వెంకటేశ్వరరావు,ముఖ్య సలహాదారులు డాక్టర్. ఎం. అచ్యుత రావు,డి పి ఆర్ టి యు నాయకులు జీ.వీ ఎస్, పెరుమాళ్ళు,నున్న రాంబాబు,డి సత్యనారాయణ, మరి ప్రభాకర్,పి నాగరాజు,ఈ వెంకట్ రెడ్డి,శిరీష, నాగిని, వివిధ మండలాల నాయకులు. పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదంపై విస్తృత చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర- విజయవాడ కార్పొరేషన్ : సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై విస్తృతమైన చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నగరంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై వీఎంసీ ఉన్నతాధికారులతో కమిషనర్ సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని ప్రతి సర్కిల్‌లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేదంపై విస్తృతంగా అవగాహన కల్పించి దానికనుగుణంగా వినియోగదారులను గుర్తించి వారితో ఒక సమావేశం నిర్వహించి 120 మైక్రోన్స్ కంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్ వాడకాన్ని సంపూర్ణంగా నగర పాలక సంస్థ నిషేదించినట్లు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ జీవిజిఎస్‌వి.ప్రసాద్, ఎంజాయ్ చెయ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు, డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ రమ్యకీర్తన, ఎస్ఈ సత్య కుమారి, యూసీడీ పీవో వెంకటనారాయణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, సిడివోలు పాల్గొన్నారు.

భూ ఆక్రమణ పై స్పందించిన మున్సిపల్ అధికారులు

విశాలాంధ్ర - పెడన : పెడన మున్సిపల్ పరిధిలోని 22 వ వార్డు రామలక్ష్మి వీవర్స్ కాలనీలో ఉన్న 472/3 సర్వే నెంబర్లు కొంత ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు సెలవు రోజులలో చెట్లను నరికి ట్రాక్టర్లతో మట్టి పూడిస్తున్నారని వారిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు ఫిర్యాదు పై సోమ వారం మున్సిపల్ కమిషనర్ మన్నెం గోపాల రావు, టిపిఓ సృజనకుమారి, టౌన్ సర్వేయర్ నాగరాజు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు శివకుమార్, పనులను అడ్డుకొని చెట్లు నరకడం చట్టరీత్యా నేరమని ప్రభుత్వ భూములు ఏదైనా ఆక్రమించి పనులు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని టిపిఓ హెచ్చరించారు. తక్షణం వార్డు ప్లానింగ్ కార్యదర్శి జి. శివకుమార్ బోర్డు ఏర్పాటు చేశారు.ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసేలా చర్యలు తీసుకుంటామని స్థానికులకు మున్సిపల్ అధికారులు తెలిపారు.

16న జనసేన జిల్లా ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - విజయవాడ (గాంధీనగర్) : ఈనెల 16న ఎన్టీఆర్ జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశం తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నామని ఆ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను తెలిపారు. సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పచయితీ రాజ్ శాఖ మంత్రిగా దేశంలో మంచి ఆదర్శంగా తీర్చి దిద్దారన్నారు. గత ప్రభుత్వ హయంలో అసలు పంచాయితీ రాజ్ శాఖ ఉందా లేదా అన్నట్టుగా నిర్వీర్యం చేశారన్నారు.నరేగా నిధులతో రోడ్లు మౌలిక వసతులు గ్రామాల్లో కల్పిస్తున్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నాం ఇతర పార్టీల నుంచి జనసేన పార్టీలోకి చేరుతున్నారన్నారు. అంతర్గత విబేధాలు రాకూడదని వైకాపా నాయకులను కూడా ఆచి తూచి చేర్చుకుంటున్నాం అన్నారు. ఈ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు, ఇతర మంత్రులు,నాయకులు వస్తున్నారన్నారని ఈ కార్యక్రమాన్ని కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి విజయవాడ తూర్పు నియోజకవర్గ , విజయవాడ పార్లమెంట్ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు,ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్‌మెడల్ సాధించిన గాయత్రికి కలెక్టర్ బాలాజీ అభినందనలు

విశాలాంధ్ర బ్యూరో - మచిలీపట్నం : కలెక్టరేట్ చాంబర్‌లో బంగారు పతకం సాధించిన గాయత్రిని జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ ఘనంగా సత్కరించారు. రాష్ట్రానికి, జిల్లాకు, గ్రామానికి పేరు తెచ్చిన గాయత్రిని శాలువతో సత్కరించి అభినందించారు. ఉత్తరాఖాండ్ రాష్ట్రంలో జనవరి 28 నుంచి ఈ నెల 14 వరకు జరుగుతున్న 3వ జాతీయ స్థాయి క్రీడల్లో జిల్లాకు చెందిన నాగాయలంక గ్రామ వాసి నాగిడి గాయత్రి స్విమ్మింగ్ మహిళల విభాగంలో అసమాన ప్రతిభను ప్రదర్శించి బంగారు పతకం సాధించడం పట్ల కలెక్టర్ అభినందించారు. అంతే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించగల నైపుణ్యం ఉందని కొనియాడారు. గాయత్రి కుటుంబ సభ్యులు జలక్రీడల పై ఉన్న ఆశక్తిని, మక్కువను అభినందించి పూర్తి సహకారం అందిస్తీని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కే. ఝాన్సీలక్ష్మి ఉన్నారు.

పీజీఆర్ఎస్‌కు తాత్కాలిక విరామం

కలెక్టర్ డీకె. బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో - మచిలీపట్నం : కృష్ణా - గుంటూరు శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గానికి ఎన్నికల షెడ్యూల్ విడుదలతో జిల్లాలో కోడ్ అమలులో ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మానికి తాత్కాలిక విరామం ప్రకటించి నట్టు జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలు జనవరి 29వ తేదీన షెడ్యూల్ విడుదల చేసిన తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినందున ఈ నెల మూడవ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు ప్రతి సోమవారం కలెక్టరేట్, రెవెన్యూ డివిజన్లు, మండల కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో నిర్వ హించే పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సెల్ సిస్టం కార్యక్రమాన్ని తాత్కాలికంగా విరామం ప్రకటించామని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. అయితే ప్రజలు తమ అర్జీని మీకోసం ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేసుకోవచ్చని, ఇందుకు తమ సమీప గ్రామ లేదా వార్డు సచివాల యాన్ని సంప్రదించవచ్చని కలెక్టర్ డీకె. బాలాజీ సూచించారు.